


# విజయభాను




విశాఖపట్నం, ఆదివారం 16-09-2018 | VIJAYABHANU DAILY VISAKHAPATNAM EDITION | సంపుటి : 42 సంచిక : 06 పేజీలు : 8 వెల : 1 రూపాయి

# జలసిరికి హారతి

- రాష్ట్రంలో 57 ప్రాజెక్టులు నిర్మిస్తాం
- చిన్నసాన ఎత్తిపోతల పథకం శిలాఫలకావిష్కరణ
- జిల్లాకు బీ ఫార్మసీ కళాశాల మంజూరు చేస్తాం
- ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు



ఎచ్చెర్ల: శ్రీకాకుళం జిల్లాలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటించారు. ఈ సందర్భంగా చిన్నసాన ఎత్తిపోతల పథకం శిలాఫలకాన్ని ఆవిష్కరించి, తోటపల్లి పాత ఆయకట్టు కాల్వల ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎచ్చెర్ల అంబేడ్కర్ వర్సిటీలో ఏర్పాటు చేసిన బహిరంగసభలో సీఎం పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో మూడేళ్లుగా తక్కువ వర్షపాతం ఉంది.. ప్రకృతితో అందరం మమేకం కావాలి. మోక్షగుండం విశ్వేశ్వరయ్య జన్మదినాన్ని ఇంజనీర్ల దినోత్సవంగా నిర్వహిస్తున్నాం.

కాటన్ దొర రాష్ట్రంలో మూడు బ్యారేజీలు నిర్మించారు. బ్యారేజీల వల్ల ప్రజల ఆర్థిక స్థితిగతుల్లో పెనుమార్పులు వచ్చాయి.

కేఎల్‌రావు, శివరామకృష్ణ రాష్ట్రానికి దిశ, దశ నిర్దేశించారు. జిల్లాలో 9లక్షల

తరువాయి 2లో..

# పరిశుభ్రతే సేవ

- మహాత్ముని కల సాకారం కావాలి
- బడిలో చెత్తను ఊడ్చిన నరేంద్ర మోదీ



న్యూఢిల్లీ : ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ శనివారం పరిశుభ్రతే సేవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోని అన్ని ప్రాంతాలు, సమాజంలోని అన్ని వర్గాలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమం అక్టోబరు 2 (మహాత్మా గాంధీ జయంతి) వరకు కొనసాగుతుందని చెప్పారు. భారతదేశం పరిశుభ్రంగా ఉండాలన్న మహాత్ముని కల సాకారమయ్యే విధంగా కృషి చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఉత్తర ప్రదేశ్ సీఎం యోగి ఆదిత్యనాథ్, బాలీవుడ్ దిగ్గజం అమితాబ్ బచ్చన్, పారిశ్రామిక దిగ్గజం రతన్ టాటాలతో మాట్లాడారు. పరిశుభ్రతే

తరువాయి 2లో..

## చంద్రబాబు చేసిన

# అభివృద్ధి గుండుసున్నా



విశాఖపట్నం : రాష్ట్రంలో ఎంతోమంది మేధావులు, ఇంజనీర్లు ఉండగా.. ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని పనులు సింగపూర్ కంపెనీలకు అప్పగిస్తు న్నారని ప్రతిపక్ష నేత, వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. 262వ రోజు ప్రజా సంకల్ప యాత్రలో భాగంగా శనివారం ఆయన బీఆర్‌టీఎస్ రోడ్డులో ఏర్పాటు చేసిన ఇంజనీర్ డే వేడుకల్లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ఇంజనీర్లను కాదని చంద్రబాబు నాయుడు సింగపూర్ కంపెనీ లకు పనులు అప్పగిస్తున్నారని మండి పడ్డారు. రాష్ట్రంలో ఉన్న టాలెంట్ ఇంజనీర్లను కాదని చంద్రబాబు విదేశీ వ్యక్తులకు రాష్ట్ర ప్రాజెక్టు

తరువాయి 7లో..

# తెదేపాను దెబ్బతీయడమే మోదీ వ్యూహం



## ఏపీ ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడు

అమరావతి: అవినీతిపరులతో అంటకాగుతూ దొంగలు అందరినీ దేశం దాటిస్తున్నారని భాజపాపై ఏపీ ఆర్థికమంత్రి యనమల రామకృష్ణుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుకు నాన్ బెయిలబుల్ వారెంట్, తప్పుడు సర్వేలను చేయించడంపైనా అసహనం వ్యక్తం చేశారు. ప్రజా సమస్యలపై పోరాడేవాళ్లకు వారెంట్లు ఇచ్చారని.. ప్రజాదరణ ఉన్నవారిని వేధింపులకు గురిచేస్తున్నారన్నారు. భాజపా పెడధోరణులు దేశానికే తీవ్ర ముప్పుగా పరిణమించాయని తెలిపారు. ప్రధాని నరేంద్రమోదీ ఎన్నికల వ్యూహాలు వికటిస్తున్నాయన్నారు. విజయ్ మాల్యా, నీరవ్ మోదీ, మెహుల్ ఛోక్సీ పరారీ వెనుక గుట్టుమట్లు భాజపా వెల్లడించాలన్నారు. ఆర్థిక

తరువాయి 2లో..

# ఎయిమ్స్‌కు గోవా సీఎం పారికర్



పనాజీ: అనారోగ్య కారణాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గోవా సీఎం మనోహర్ పారికర్ మెరుగైన వైద్యం కోసం నేడు దిల్లీలోని ఎయిమ్స్ ఆసుపత్రికి వెళ్లనున్నారు. శనివారం ఉదయం పారికర్ ప్రత్యేక విమానంలో దిల్లీ వెళ్తారని గోవా సీఎంవో కార్యాలయం తెలిపింది. ఈ ప్రత్యేక విమానాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది.

కాగా.. పారికర్ ఆరోగ్య సమస్యల దృష్ట్యా తరచూ ఆయన విధులకు సెలవు పెట్టాల్సి వస్తోంది. దీంతో పాలనా వ్యవస్థ దెబ్బతింటోందని ప్రతిపక్ష కాంగ్రెస్ ఆరోపిస్తోంది. వెంటనే గోవాలో రాష్ట్రపతి పాలన తీసుకురావాలని డిమాండ్ చేస్తోంది. మరోవైపు సీఎం బాధ్యతల నుంచి పారికర్ కూడా తప్పుకోవాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ విషయమై ఇప్పటికే ప్రధాని మోదీ, భాజపా జాతీయాధ్యక్షుడు అమిత్‌షాతో చర్చించినట్లు సమాచారం.

ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా ప్రస్తుతం తాను సీఎంగా కొనసాగలేనని

తరువాయి 2లో..

# కొత్త తరహా వైద్య ఉపకరణాల తయారీపై దృష్టి



## గీతం స్నాతకోత్సవంలో ఐసిఎమ్ఆర్ డైరక్టర్ జనరల్ ప్రొ. బలరామ్ భార్గవ్

విశాఖపట్నంః కేంద్రప్రభుత్వం ప్రారంభించిన ఆయుష్మాన్ భారత్ పథకం విజవంతముగా అమలు జరగాలంటే దేశంలో నిపుణులు కొత్త తరహ వైద్య ఉపకరణాల తయారీపై దృష్టి సారించాలని ఇండియన్ కౌన్సిల్ పర్ మెడికల్ రిసెర్చ్ (ఐసిఎమ్ఆర్) డైరక్టర్ జనరల్ ప్రొఫెసర్ బలరామ్ భార్గవ పేర్కొన్నారు. గీతం డీమ్డ్‌విశ్వవిద్యాలయం 9వ స్నాతకోత్సవంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గోని ప్రసంగించారు. ఒకప్పుడు వైద్యంకోసం విదేశాలకు వెళ్లే పరిస్థితి నుంచి నేడు వివిధ దేశాలకు చెందినవారు చికిత్సకోసం భారత్‌కు వచ్చే దిశగా వైధ్యరంగంలో ప్రగతి సాదించామన్నారు. హరిత విప్లవం, శ్వేతవిప్లవం తరువాత ఐటి రంగంలో అభివృద్ధి చెందినప్పటికి దేశంలోనే అధిక శాతం ప్రజలకు ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాలకు అత్యవసర వైధ్యసేవలు అందించలేక పోతున్నామన్నారు. సామాన్యులకు సహింతం సత్వరవైధ్యం అందేలా నూతన ఆవిష్కరణ లద్వారా వైద్య ఉపకరణాలు రూపొందించాల్సిఉందన్నారు. దీనికి గాను ఇప్పటికే ఆల్ ఇండియా ఇనిస్టిట్యూట్ అఫ్ మెడికల్ సైన్సెస్ (ఎయిమ్స్)

తరువాయి 2లో..




## రానున్న రెండు మూడేళ్లలో జిల్లాలో

# లక్ష గృహాల నిర్మాణం

- ప్రస్తుతం 15 వేల గృహ నిర్మాణాలు ప్రారంభం .. మిగిలిన గృహాలు కూడా త్వరలో ప్రారంభం
- మల్కాపురం 49 వార్డులో జి-ప్లస్ త్రీ తరహాలో నిర్మించిన 320 గృహాలు ప్రారంభం
- విశాఖ జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్



విశాఖపట్నం: జిల్లాలో నిరుపేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలంటే ఇంకా లక్ష గృహాలు పైగా నిర్మించాల్సి ఉందని జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ తెలిపారు. రానున్న రెండు మూడేళ్లలో ఈ లక్ష గృహ నిర్మాణా లను ప్రారంభించి జిల్లాలోని నిరు పేద లందరికీ

తరువాయి 2లో..



## తల మీదే... రక్షణ మీదే

# హెల్మెట్ వాడకంపై యలమంచిలి పోలీసులు వినూత్న ప్రచారం




యలమంచిలి రూరల్ : ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్‌పై ఎంత అవగాహన కల్పించినా, ఎన్ని సార్లు అపరాద రుసుములు విధిం చినా హెల్మెట్ ధరించాలనే విషయంలో మాత్రం వెనుకడుగు వేస్తూనే ఉన్నారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని యలమంచిలి పోలీసులు వినూత్న రీతిలో ప్రచారం చేస్తున్నారు. వినాయక చవితిని పురస్కరించుకొని పలు ప్రదేశాల్లో వినాయకుడు హెల్మెట్ పట్టుకున్నట్లు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయించారు. ఆ ఫ్లెక్సీలో తల మీదే ! రక్షణ మీదే ! ఒక తలపోతే, రెండో తల పొందలేరు నాలాగ. హెల్మెట్ ధరించండి రక్షణ పొందండి అని వినూత్నంగా ఈ ప్రచారం చేస్తున్నారు. దీన్ని చూసి పలువురు పోలీసులను అభినందిస్తున్నారు. ఈ సందర్భంగా యలమంచిలి సిఐ విజయనాథ్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. హెల్మెట్ ధరించడం వల్ల ప్రమాదంలో ప్రాణాలు పోగొట్టుకోకుండా ఉండేందుకు సహాయపడుతుందన్నారు. కావున అందరూ హెల్మెట్ ధరించాలని సూచించారు.

# సిపిఎస్ రద్దు కోరుతూ సన్నాహక సమావేశం



అనంతగిరి : మండలంలో బాలికల 1పాఠశాలనందు సిపిఎస్ విధానం రద్దు కోరుతూ సన్నాహక సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది

ఈ కార్యక్రమంలో భాగంగా ఫ్యాప్ టో నాయకులు ఎస్.రాంబాబు, డి.సన్యాసారావు వి.భాస్కరరావులు మాట్లాడుతూ ఈ నెల తేదీ 17న నల్లబ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం ఈ నెల తేదీ18న చలో అసెంబ్లీ కార్యక్రమం చాక్ డౌన్ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఫ్యాక్టో నాయకులు తెలిచేశారు ఈ కార్యక్రమంలో మల్లేశ్వరరావు, జె.ఆనందరావు టి.రాజ్ కుమార్ జి.దయానిధి, శైలేజా తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఐటిఐ కూడలి వద్ద వినాయకుని దర్శించుకున్న ప్రభుత్వ విప్ గణబాబు



కంచరపాలెం : జీవీఎంసీ 41 వ వార్డు పరిధి ఐటిఐ కూడలి వద్ద కుమార్ బాయిస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భైరవ ద్వీపం సెట్‌లో వినాయకుని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ గణబాబు దర్శించుకున్నారు. భైరవ ద్వీపం సెట్ ను చూసిన ఆయన యువతకు అబినందించారు. అంతకుముందు స్వామివారిని దర్శించుకున్న ఆయన ప్రత్యక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో టీడీపి వార్డు నాయకులు అజయ్ బాబు కార్తీక్ కుట్టా, మహిళ అద్యక్షురాలు లక్ష్మి, గజపతి, తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యూరులో కొత్తగా

# 16 ప్రదర్శన క్షేత్రాలు

కొయ్యూరు : వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ(ఆత్మ) ఆధ్వర్యంలో చింతపల్లి బ్లాక్ కొయ్యూరు మండలంలో 16 ప్రదర్శన క్షేత్రాలు ఏర్పాటు చేయాలని నిర్ణయించామని ఏఒ ఎస్.విజయ లక్ష్మి తెలిపారు. ఖరీఫ్‌లో పది పూర్తి చేశామని, మిగిలిన వాటిని రబీలో పూర్తి చేస్తామన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతులకు జీవామృతం తయారీ డ్రమ్ములను అందజేశారు. రాగిలో గులి పద్ధతి ద్వారా ఎక్కువ దిగుబడి సాధించవచ్చునన్నారు. పత్తిలో కందిని అంతర పంటగా వేయవచ్చునని సూచించారు. సామపై సస్యరక్షణ పద్ధతిని వివరించారు. అలాగే డ్రమ్ము సీడర్ పద్ధతిలో వరిని చేయడం, వేరుశెనగలో అంతర పంటగా కందిని ఏ విధంగా ఎలా చేపట్టారో సూచించారు. దీనిలో భాగంగా డెమో చేస్తున్న రైతులకు ఇన్‌పుట్ సబ్సిడి కింద రూ.3,500 ఇస్తామన్నారు.

# విప్పలపాలెం ఆయకట్టుకు జలహారతి



విప్పలపాలెంలో జలహారతి ఇస్తున్న దృశ్యం

గొలుగొండ : మండలంలో శనివారం విప్పలపాలెం ఆయకట్టు సాగునీరుకు మండలంలోని నాయకులు జలహారతి ఇచ్చారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ అడిగర్ల అప్పలనాయుడు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసమే జల హారతి కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందన్నారు. సాగునీరుకు రైతులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో విప్పలపాలెం ఆయుకట్టు కాల్వలకు రావణపల్లి రిజర్వాయర్ పంట కాలువలకు రెండు కోట్ల రూపాయల ఖర్చుతో సిమెంట్ లైనింగ్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అలాగే లక్షలాది రూపాయలతో రావణాపల్లి రిజర్వాయర్‌తో పాటుగా పలు చెరువులకు పూడికతీయించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ చిటికెల తారక వేణుగోపాల్, ఇరిగేషన్ జెఇ రామన్న పాత్రుడు, నీటి సంఘం అధ్యక్షులు లగుడు రామ్మూర్తినాయుడు, పార్టీ సీనియర్ నాయకులు ఆదపురెడ్డి గోపాలకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా కోతులు పట్టివేత

యలమంచిలి రూరల్ : ఎట్టకేలకు మున్సిపాలిటీ అధికారులు కోతులు పట్టివేత చర్యలకు శ్రీకారం చుట్టారు. ఇందుకు ఏలూరు నుంచి 30 మందిని తీసుకువచ్చారు. వీరు యలమంచిలి పట్టణంలో పలు ప్రాంతాల్లోని 42 కోతులను పట్టుకున్నారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ ప్రసాదరాజు మాట్లాడుతూ కోతులు సంచరిస్తున్న ప్రాంతాల ప్రజలు 9885060457, 9247898606కు సమాచారం తెలియజేయాలని సూచించారు.

# రావికమతంలో ముమ్మరంగా ఫాగింగ్

రావికమతం : రావికమతం గ్రామంలోని అన్ని వీధుల్లో దోమల బెడద నివారణకు ముమ్మరంగా ఫాగింగ్ చేపడుతున్నారు. రావికమతంలో పారిశుద్యం లోపంతో పాటు దోమలు కూడా ఎక్కువయ్యాయి.ఈనేపద్యంలో పంచాయతీ అధికారులు ఒక ఫాగింగ్ మెషిన్ కొనుగోలు చేసి ఈ చర్యలకు పునుకున్నారు. ఈవొపిఆర్‌డి మహేష్, కార్యదర్శి కృష్ణమోహన్ పర్యవేక్షణ ఈ పనులు జరుగుతున్నాయి.



## రానున్న రెండు మూడేళ్లలో జిల్లాలో లక్ష గృహాల నిర్మాణం

శాశ్వత గృహ వసతి కల్పిస్తామని ఆయన తెలిపారు. మల్కాపురం 49 వార్డులోని అల్లూరి సీతారామరాజు నగర్‌లో జి ప్లస్ త్రీ తరహాలో ఎన్.టి.ఆర్ స్పెషల్ అర్బన్ హౌసింగ్ స్కీమ్ క్రింద నిర్మించిన 320 గృహాలను శనివారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో కలెక్టర్ మాట్లాడుతూ నిరుపేదలందరికీ సంతృప్తికర స్థాయిలో ప్రభుత్వ పథకాలను మంజూరు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

రేషన్ కార్డులు, పింఛన్లు, చంద్రన్న బీమా పాలసీలు అర్హులందరికీ మంజూరు చేయడం జరుగుతుందన్నారు. అయితే ప్రభుత్వ భూమి తగినంతగా అందుబాటులో లేని కారణంగా గృహ నిర్మాణం సకాలంలో చేపట్టి పూర్తి చేయలేకపోతున్నామన్నారు. ప్రభుత్వ భూముల సేకరణకు పెద్ద ఎత్తున ల్యాండ్ పూలింగ్ కార్యక్రమాలను చేపట్టామన్నారు. భూముల సేకరణ పూర్తయిన వెంటనే గృహ నిర్మాణ ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదిక చేపట్టి పూర్తి చేస్తామని ఆయన తెలిపారు. ఈ గృహ నిర్మాణాలను సకాలంలో పూర్తి చేసేందుకు గృహనిర్మాణ సంస్థ మరియు ఎపి టిడ్కో గట్టిగా కృషి చేస్తున్నాయన్నారు.

మల్కాపురం 49వ వార్డు లోని అల్లూరి సీతారామరాజు నగర్ లో రూ. 16 కోట్లు వెచ్చించి జి ప్లస్ త్రీ తరహాలో 320 గృహాలను నిర్మించడం జరిగిందన్నారు. ఈ గృహాలను అర్హులందరికీ కేటాయించడం జరుగుతుందని, మిగిలినవారికి కొండపై నిర్మించే గృహ నిర్మాణ ప్రాజెక్టుల్లో ఇళ్లను కేటాయిస్తామని ఆయన తెలిపారు. ఈ గృహ నిర్మాణాల ప్రాజెక్టులను సకాలంలో చేపట్టి నిరుపేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వ విప్ మరియు విశాఖ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు పి జి వి ఆర్ నాయుడు గట్టిగా కృషి చేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ప్రభుత్వ విప్ మరియు పశ్చిమ నియోజకవర్గం శాసనసభ్యులు పి జి వి ఆర్ నాయుడు మాట్లాడుతూ నిరుపేదలందరికీ శాశ్వత గృహ వసతి కల్పించేందుకు ప్రభుత్వం పలు గృహనిర్మాణ ప్రాజెక్టులను చేపట్టినట్లు తెలిపారు. తమ నియోజకవర్గం పరిధిలో 8 వేల గృహాలు ఈ ఏడాది గ్రౌండ్ చేయాలనే లక్ష్యంతో ఉన్నట్టు ఆయన తెలిపారు. ఒక్కొక్క వార్డులోని నిరుపేదలకు 700 గృహాలను కేటాయిస్తున్నామన్నారు. ఇప్పుడు ప్రారంభించిన గృహాలను లాటరీ పద్ధతిలో లబ్ధిదారులకు కేటాయిస్తున్నట్లు ఆయన తెలిపారు. దరఖాస్తుదారులు అందరూ మల్కాపురం లోని ఆంధ్రాబ్యాంక్ లో నిర్ణీత ఖాతాకు రూ. 10000/- వెంటనే జమ చేయాల్సిందిగా ఆయన కోరారు. ఏ ఒక్కరికి అంత కంటే అదనంగా సొమ్ము ఇవ్వాల్సిన పని లేదని ఆయన స్పష్టం చేశారు. గృహ నిర్మాణ సంస్థ పథక సంచాలకులు ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, డివిజనల్ ఇంజనీర్, సహాయక ఇంజినీర్లు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున ఈ కార్యక్రంలో పాల్గొన్నారు.

## కొత్త తరహా వైద్య ఉపకరణాల తయారీపై దృష్టి

మరియు ఢీల్లి ఐఐటి సంయుక్తంగా కలిసి పని చేస్తున్నాయన్నారు. బెనారస్ హిందూ విశ్వవిద్యాలయం తరువాత గీతం డిమ్డ్ విశ్వవిద్యాలయంలో బహుముఖ కోర్సులు గమనించానని వైద్య ఉపకరణాల తయారిపై దృష్టి నిలపాలని సూచించారు. ఇంజనీరింగ్ పరిశోధకులు, వైద్యులు, మానసిక శాస్త్ర పరిశోధకులు కలిసి పనిచేస్తే కొత్త అవిష్కరణలు సాధ్యపడతాయన్నారు.

గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు ముఖ్య అతిధి ప్రొఫెసర్ బలరామ్ భార్గవకు గీతం విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) ను అందజేశారు. స్నాతకోత్సవంలో భాగంగా తెలుగు సాహితీ వికాసానికి కృషి చేస్తున్న పేరి రవికుమార్‌కు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డిలిట్) ను అందజేశారు.స్నాతకోత్సవంలో గీతం వైస్‌ఛాన్సలర్ వార్షిక నివేదిక సమర్పించారు. మొత్తం రెండువేల మందికి స్నాతకోత్తర పట్టాలను అందించారు.

## జలసిరికి హారతి

ఎకరాలకు రెండు పంటలకు నీళ్లిస్తాం. రాబోయే సీజన్ కల్లా రూ.190 కోట్లతో పనులు పూర్తి చేస్తాం. నష్టపోయిన రైతులకు ఉదారంగా పరిహారం ఇచ్చాం. రాష్ట్రంలో 57 ప్రాజెక్టుల నిర్మాణం చేపడుతున్నాం. మార్చి నాటికి 27 ప్రాజెక్టులు చేపట్టేలా ముందుకెళ్తున్నాం. రణస్థలం ప్రభుత్వాసుపత్రిని 50 పడకల ఆసుపత్రిగా మారుస్తాం. జిల్లాకు బీ ఫార్మసీ కళాశాల మంజూరు చేస్తాం. శ్రీకాకుళం జిల్లాలో సమృద్ధిగా వనరులు ఉన్నాయి. జిల్లాను బ్రహ్మాండంగా తయారు చేస్తాం అని చంద్రబాబు వెల్లడించారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు దేవినేని ఉమామహేశ్వరరావు, కళా వెంకట్రావు, అచ్చెన్నాయుడు, ఎంపీలు రామ్మోహన్ నాయుడు, అశోక్‌గజపతిరాజు తదితరులు పాల్గొన్నారు.

## పరిశుభ్రతే సేవ

సేవ కార్యక్రమం కోసం వారు చేస్తున్న కృషిని అడిగి తెలుసుకున్నారు. దేశంలో పారిశుద్ధ్యం నాలుగేళ్ళలో 40 శాతం నుంచి 90 శాతానికి పెరిగిందన్నారు. నాలుగేళ్ళలో 450 జిల్లాలు బహిరంగ మల, మూత్ర విసర్జన రహిత జిల్లాలుగా మారుతాయని ఎవరైనా ఊహించారా? అని అడిగారు. మోదీ స్వయంగా చీపురుపట్టి, పహార్‌గంజ్‌లోని బాబా సాహెబ్ అంబేద్కర్ హయ్యర్ సెకండరీ స్కూల్ ప్రాంగణంలో చెత్తను ఊడ్చారు.

## తెదేపాను దెబ్బతీయడమే మోదీ వ్యూహం

నేరగాళ్లు విదేశాలకు పరారు కావడం వెనుక సూత్రధారులు.. పాత్రధారులు ఎవరో భాజపా వెల్లడించాలన్నారు. 8ఏళ్ల క్రితం బాబ్లీ ప్రాజెక్టుపై పోరాడితే ఇప్పుడు వారెంట్లు రావడం ఏమిటని ప్రశ్నించారు. బాబ్లీ మీద పోరాటం ఎవరి కోసం.. 74మంది ఎమ్మెల్యేలు, ఎంపీలు లాఠీదెబ్బలు తిన్నదెవరి కోసం.. తెలుగువాళ్లు ఎక్కడున్నా సుభిక్షంగా ఉండాలన్నదే తెదేపా ధ్యేయం అని వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో తెదేపాను దెబ్బతీయాలన్నదే నరేంద్ర మోదీ వ్యూహమని పేర్కొన్నారు. తెదేపా ఆధ్వర్యంలో మోదీ వ్యతిరేక శక్తులు బలోపేతం కావడంపై భాజపాలో అక్కసు నెలకొందని, భాజపా వ్యతిరేక కూటమిని బలహీన పరిచేందుకే మోదీ మహా కుట్రలు పన్నుతున్నారని యనమల ధ్వజమెత్తారు. చంద్రబాబుకు నాన్ బెయిలబుల్ వారెంట్లు రావడం కూడా ఇందులో భాగమేమనని ఆయన దుయ్యబట్టారు చేయించారని ఆరోపించారు. 2014లో ఇవే సంస్థలు చేసిన సర్వేలు అవాస్తవమని ప్రజాతీర్పు రుజువు చేసిందన్నారు. సర్వేల ముసుగులో ప్రజాభిప్రాయాన్ని తారుమారు చేయడం అసాధ్యమని, వేధింపు చర్యలకు ప్రజలే భాజపాకు గుణపాఠం చెబుతారని అన్నారు. తెలుగు ప్రజల గుండెల్లో నుంచి టీడీపీని దూరం చేయడం ఎవరి తరం కాదని మంత్రి యనమల స్పష్టం చేశారు.

## ఎయిమ్స్‌కు గోవా సీఎం పారికర్

పారికర్.. మోదీ, అమిత్‌షాలను చెప్పినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. అయితే ఇప్పటికిప్పుడు ముఖ్యమంత్రిని మార్చడం కాస్త కష్టమని, అందుకే తదుపరి ఆదేశాలు వచ్చేంత వరకు సీఎంగా కొనసాగాలని పారికర్‌కు అమిత్‌షా సూచించినట్లు తెలుస్తోంది. ప్యాంక్రియాటిక్ సమస్యతో బాధపడుతున్న పారికర్ ప్రస్తుతం గోవాలోని ఓ ప్రయివేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. గతంలో ముంబయిలోని లీలావతి ఆసుపత్రిలోనూ చికిత్స తీసుకున్న ఆయన.. అమెరికాకు కూడా వెళ్లి మూడు నెలలపాటు వైద్యం తీసుకున్నారు.




# 'సుగర్ ఫ్యాక్టరీ' నిధులు పక్కదారి పడితే ఊరుకునేదిలేదు

## జనసేన నాయకులు సీతారాం



చంద్రబాబు ఇంటి ముందు ధర్నా చేస్తామని సీతారాం హెచ్చరించారు.

అనకాపల్లి : తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి ఇటీవల మంజూరైన నిధులు విడుదల కాకముందే వాటిని స్వాహా చేసేందుకు స్కెచ్ వేస్తున్నారని జనసేన నియోజకవర్గ నాయకులు కొణతాల సీతారాం ఆరోపించారు. పట్టణంలోని విజయరామరాజు పేట దళిత వాడలో తన సొంత నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాలును ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్రజా సంక్షేమం కోసం జనసేన తరపున తాను అవసరమ్కెతే సొంత డబ్బుతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. దీనిలో భాగంగానే గ్రామాల్లో వ్యవసాయ బోర్లు వేసే కార్యక్రమం జరుగుతోందన్నారు. విజయవాడలో పది రోజుల పాటు ధర్నా నిర్వహించి ఫ్యాక్టరీకి నిధులు మంజూరు చేయించిన ఘనత కూడా తమ పార్టీకే దక్కుతుందన్నారు. అయితే ఇంత వరకు ప్రభుత్వం నుంచి ఫండ్ రిలీజ్ అవ్వలేదన్నారు. స్థానిక ఎమ్మెల్యే పీలా గోవిందు సత్యనారాయణ ఆ విషయంపై దృష్టి సారించకుండా ఫ్యాక్టరీకి పాలకవర్గం వేసేందుకు పావులు కదుపుతున్నారన్నారు. కేవలం నిధులను పక్కదారి పట్టించేం దుకే ఈ ప్రతిపాదనను తెరపైకి తెచ్చారని విమర్శిం చారు. ప్రభుత్వం గ్రాంట్ రూపంలో ఇచ్చిన ప్రతి రూపాయి అధికారుల ద్వారా కార్మికులకు, సంస్థలకు బకాయిలు చెల్లించాలని, అధికార పార్టీ నాయకులు వేలు పెడితే తాము ఊరుకునేది లేదన్నారు. దీనికి భిన్నంగా ఒకవేళ పాలకవర్గం వేయాలని చూస్తే ఈసారి ముఖ్యమంత్రి చంద్రబాబు ఇంటి ముందు ధర్నా చేస్తామని సీతారాం హెచ్చరించారు.

# అభివృద్ధి పనులను వేగంగా పూర్తి చేయండి

## అధికారులను ఆదేశించిన మంత్రి అయ్యన్న పాత్రుడు

నర్సీపట్నం : నియోజకవర్గంలో అమలు చేస్తున్న వివిధ అభివ అద్ధి పనులను వేగవంతం చేయాలని రోడ్లు భవనాల శాఖ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు ఇంజనీరింగ్ ఇతర అధికారులను ఆదేశించారు. శనివారం సిటీ క్లబ్‌లో నిర్వహించిన సమీక్షా సమావేశంలో జరిగిన ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మండలాలకు 4 కళ్యాణ మండపాలు మంజూరయ్యాయని వాటికి వెంటనే స్థలాలు సేకరించాలని ఆదేశించారు. తూటిపాల, వెదురుపల్లి ల వద్ద నిర్మిస్తున్న వంతెన పనులు, లింగాపురం రోడ్డు పనులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, మొదలైన వాటిపై సమీక్షించారు. ఇళ్ల పట్టాల లబ్ధిదారుల ఎంపిక వేగంగా పూర్తి చేయాలని గాంధీ జయంతి రోజున పట్టాలు అందించేందుకు సిద్ధం చేయాలని ఆదేశించారు. పట్నంలో ఉన్న ప్రభుత్వ భూములు, స్థలాలు ఎటువంటి ఆక్రమణలకు గురి కాకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉండాలన్నారు.

**రూ 4.5 కోట్ల తో అర్బన్ విద్యుత్ సబ్ స్టేషన్:**

నర్సీపట్నం పట్టణానికి సమర్థవంతంగా విద్యుత్ సరఫరా చేసేందుకు గాను పట్నంలో ప్రత్యేకంగా ఒక విద్యుత్ సబ్ స్టేషన్ రూ 4 కోట్ల 50 లక్షల తో మంజూరు చేశారని దానికి అవసరమైన స్థలాన్ని వెంటనే గుర్తించాలని మున్సిపల్ కమిషనర్ తాసిల్దార్ లను ఆదేశించారు.

**లైసెన్స్ లేని ఆటోలపై చర్యలు:**

తగిన దృవపత్రాలు లైసెన్సులు లేనటువంటి ఆటోలను గుర్తించి వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన పత్రాలు లేనట్లయితే ప్రమాదానికి గురైనప్పుడు అందులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి బీమా వర్తించదన్నారు. ఈ విషయంలో ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ప్రతి శనివారం ఆర్‌టిఒ, పోలీసు సంయుక్తంగా తనిఖీలు చేపట్టి సరైన పత్రాలు లేని ఆటోలను ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతించవద్దని పట్టణ సీఐ సింహాద్రి నాయుడును ఆదేశించారు. ఈ సమావేశంలో తహశీల్దార్ వి.వి.రమణ, మున్సిపల్ కమిషనర్ జె.సురేంద్ర, పంచాయతీ రాజ్ ఈఈ (ప్రాజెక్ట్) గోపీనాథ్, హౌసింగ్ డిఇ శ్రీనివాస్, మున్సిపల్ ఏఇ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

### మృతుని కుటుంబానికి
# చంద్రన్న బీమా పంపిణీ

**విశాఖ అర్బన్ టిడిపి జిల్లా కార్యదర్శి రమణ**



గాజువాక: ప్రతీ వ్యక్తి జననం నుండి మరణం వరకు పైసా ఖర్చు లేకుండా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్ని వయసుల వారికీ అన్ని పథకాలను అందుబాటులోకి తెచ్చిన వ్యక్తి అని విశాఖ అర్బన్ టిడిపి జిల్లా కార్యదర్శి దొడ్డి రమణ పేర్కొన్నారు. శనివారం గాజువాక 50వ వార్డులో భానోజీ తోటలో సత్తమ్మ తల్లి గుడి వద్ద సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల మరణించిన పిలా శ్రీనివాసరావు తండ్రి సూర్యనారాయణకు చంద్రన్న బీమా పథకం కింద 2,00,000 రూపాయల మంజూరయ్యాయని అందులో మొదటి విడతగా 5,000 రూపాయల ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందిస్తున్నట్లు తెలిపారు. మిగతా సొమ్ము బ్యాంకు ఖాతాకు జమ అవుతుందని తెలిపారు. ఈ విధంగా బీమా సొమ్మును అందజేస్తున్నందుకు మనమంతా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు రుణపడి ఉంటామని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి మరల చంద్రబాబు నాయుడునే గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో శాసనసభ్యుడు పల్లా శ్రీనివాసరావు, అతని కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. దొడ్డి రమణ, జి. అబ్బాయి, జగదీష్, గ్రామ పెద్దలు, యుసిడి ఎల్వి లక్ష్మి, బీమా సిబ్బంది సంతోషి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# తీరప్రాంత పరిశుభ్రత అందరి బాధ్యత

**వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు**



ఆంధ్ర విశ్వవిద్యాలయం: తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాల్సిన బాధ్యత అందరిపైన ఉంటుందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ విద్యార్థులు చేపట్టిన బీచ్ క్లీనింగ్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. అంతర్జాతీయ తీరప్రాంత పరిశుభ్రత దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్‌కె బీచ్ నుంచి వైఎంసిఏ వరకు ర్యాలీని ఏర్పాటు చేశారు. ప్రజల్లో అవగాహన కల్పించే విధంగా ఏర్పాటు చేసిన ర్యాలీని వీసీ నాగేశ్వర రావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ప్లాస్టిక్ వినియోగం పెరిగిపోవడం వలన తీర ప్రాంతం, సముద్రం కలుషితం అయిపోతోందన్నారు. విద్యావంతులు సామాజిక స్పృహ, పర్యావరణ చైతన్యంతో నడచుకోవాలన్నారు. విద్యార్థులను భాగస్వాములను చేస్తూ ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించిన ఆచార్యులను అభినందించారు. అనంతరం విద్యార్థులు సాగర తీరాన్ని శుభ్రపరిచారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ ఆచార్య టి.వినోద రావు, ఆచార్య గౌరీ శంకర్, డాక్టర్ కె.ఎస్.ఎన్ మూర్తి, ఆచార్య పి.రామా రావు, ఆచార్య జి.సుధాకర్, విశ్రాంత ఆచార్యులు, ఆచార్యులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# జ్వరాలపై ప్రజల్లో విస్తృత ప్రచారం



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూ జాతీయ సేవ పథకం విద్యార్థుతో జ్వరాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం జరిగిందని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు తెలిపారు. ఈ నెల 12, 13 తేదీలలో ఏయూ పరిధిలోని విశాఖ, విజయనగరం జిల్లాలలో ఏయూ పరిధిలోని ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారన్నారు. రెండు రోజుల కార్యక్రమ వివరాలతో కూడిన నివేదికను ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఆర్.డి సంపత్ కుమార్ శనివారం ఉదయం వర్సిటీ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావుకు అందజేశారు.

అవగాహన కార్యక్రమంలో ఏయూకు అనుబంధంగా ఉన్న 232 జాతీయ సేవ పథకం యూనిట్‌లు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. సుమారు 23వేల మంది విద్యార్థులు అవగాహన కార్యక్రమంలో భాగస్వాములయ్యారన్నారు. రెండు రోజుల పాటు జాతీయ సేవా పథకం విద్యార్థులు ప్లకార్డులను పట్టుకుని అవగాహన ర్యాలీలు, అవగాహన సదస్సులు, సాంస్కృతిక కార్యక్రమాలు, ఇంటింటా సర్వే జరిపామన్నారు. కార్యక్రమాలలో స్వచ్ఛంద సంస్థలు, ఎస్‌హెచ్‌జిలు, వైద్యఆరోగ్య శాఖ, మున్సిపల్ శాఖ, ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తూ కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జ్వరాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ, పరిసరాల పరిశుభ్రత ప్రాధాన్యతను విద్యార్థులకు వివరించడం జరిగిందన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

ఆంధ్ర విశ్వవిద్యాలయం: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు అన్నారు. శనివారం ఉదయం ఏయూ హెచ్‌ఆర్‌డిసి కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన స్వచ్ఛ హీ సేవ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో కలసి పరిసరాలను శుభ్రం చేశారు. విశ్వవిద్యాలయంలో ఎన్‌సిసి, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు నిరంతర స్వచ్ఛభారత్ కార్యక్రమంలో పాల్గొనడం జరుగుతోందన్నారు.

గత నాలుగు సంవత్సరాలుగా నిర్వహిస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమాల వలన ప్రజలలో ఎంతో చైతన్యం కలిగిందన్నారు. పరిశుభ్ర నగరంగా విశాఖను తీర్చిదిద్దడంలో యువత భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఆర్.డి సంపత్ కుమార్, ఆచార్య ఎన్.ఏ.డి పాల్, ఆచార్య పి.విశ్వనాథం, డాక్టర్ ఎస్.హరనాథ్ ,ఎన్‌సిసి వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# కనక మహాలక్ష్మి అమ్మవారి పవిత్రోత్సవములు ప్రారంభం



బురుజుపేట: శ్రీ కనకమహాలక్ష్మి దేవస్థానంలో కనక మహాలక్ష్మి అమ్మవారి పవిత్రోత్సవములు 19వ తేదీ నుండి 22వ తేదీ వరకు ఘనంగా నిర్వహించబడునని ఆలయ కార్యనిర్వహణాధికారి ఎస్.జె. మాధవి పేర్కొన్నారు. 19న విశ్వక్షేన పూజతో ఈ ఉత్సవాలు ప్రారంభమై 20న పవిత్ర అభిమంత్రణ, అగ్నిమధనం, హోమము, 21న ప్రధాన హోమము, అష్ట కలశ స్థాపన పవిత్రారోపణం, 22న నిత్య హోమము, పవిత్ర అవరోహణం, మహా పూర్ణాహుతి, మహాసదస్య ఆశీర్వచనం తదితర కార్యక్రమాలతో అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి తెలియజేశారు. పై పండగ రోజులలో అమ్మవారి అంతరాలయ దర్శనం ఉండదు. కనుక అమ్మవారిని బయటనుంచి దర్శించుకోవలసినదిగా భక్తులకు విజ్ఞప్తి చేస్తున్నట్లు ఆలయ అధికార వర్గాలు పేర్కొన్నాయి.

# వివేకానందలో ఇంజనీర్స్ డే వేడుకలు



విశాఖపట్నం: స్థానిక శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థలో శనివారం ఇంజనీర్స్‌డే వేడుకలు నిర్వహించారు. విద్యా సంస్థల ప్రిన్సిపాల్ మరియు కరస్పాండెంట్ డాక్టర్ ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు. భారతదేశపు ప్రముఖ ఇంజనీరు పండితుడు మోక్షగుండం విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈయన గొప్ప రాజనీతిజ్ఞుడు అని, మైసూర్ సంస్థానానికి 1912 నుంచి 1918 వరకు దివానుగా పనిచేశారన్నారు. 1955లో ఆయనకు భారతదేశంలో అత్యున్నత పురస్కారమైన భారత రత్న లభించిందన్నారు. ఆయన ప్రజలకు చేసిన సేవలకు గాను బ్రిటీష్ ప్రభుత్వం తరుపున ఐదవ కింగ్ జార్జి నైట్ కమాండర్ ఆఫ్ ది ఆర్డర్ ఆఫ్ ఇండియన్ ఎంపైర్ బిరుదునిచ్చి సత్కరించారన్నారు.

భారత దేశంలో ఆయన జన్మదినం అయిన సెప్టెంబరు 15న ఇంజనీర్స్‌డే జరుపుకుంటున్నామన్నారు. మైసూర్‌లో గల ప్రముఖ ఆనకట్ట కృష్ణరాజ సాగర్‌కు ఆయన చీఫ్ ఇంజనీర్‌గా పనిచేశారన్నారు. హైదరాబాదు మూసీ నది వరదల నుంచి రక్షించడానికి పథకాలను రూపొందించారన్నారు. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా పాఠశాల ఆవరణలో ఆయనకు ఘన నివాళి అర్పించారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని భారత దేశానికి సేవ చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# పోర్టు స్కూలును రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనానికి అసెంబ్లీలో చర్చించండి

**చైల్డ్ రైట్స్ ప్రొటెక్షన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు**



విశాఖ సిటీ: విశాఖపట్నం పోర్టు ట్రస్ట్ ఆధీనంలో కైలాసపురంలోగల గోదావరి ప్రైమరీ స్కూలులో ఈ విద్యా సంవత్సరం ఒకటో తరగతి నుండి అడ్మిషన్ల ప్రక్రియ నిలిపివేసింది. ఈ ప్రక్రియ బాలల హక్కులకు విఘంగా భావించిన సిఆర్‌పిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు గొండు సీతారాం, ఏయూ విద్యార్థి నాయకుడు సమయం హేమంత్ కుమార్‌లు విశాఖ ఉత్తర నియోజకవర్గం బిజెపి విష్ణుకుమార్ రాజును సీతమ్మధారలోని ఆయన స్వగృహంలో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విష్ణుకుమార్ రాజు మాట్లాడుతూ సిఆర్‌పిఎఫ్ వినతిని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ముందుగా దీనిని విద్యాశాఖ మంత్రి దృష్టికి ముందుగా తీసుకువెళ్తానని హామీ ఇచ్చారు. ఈ విషయమై ఎన్నిసార్లు విద్యాశాఖ మంత్రి, జిల్లా కలెక్టర్ ప్రవీణ్ కుమార్ దృష్టికి తీసుకువెళ్లినా ఫలితం శూన్యమేనని సిఆర్‌పిఎఫ్ నాయకులన్నారు. కావున దీనిని తక్షణమే అసెంబ్లీ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించి చిన్నారుల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు స్కూలును రాష్ట్ర ప్రభుత్వం చేపట్టేలా చూడాలని ఎమ్మెల్యేను కోరారు. దీని విషయమై అలసత్వం వహిస్తే స్థానికులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమం చేపట్టేందుకైనా సిద్ధమేనని తామన్నారు.

# డెంగ్యూ నివారణపై ఇంటింటా ప్రచారం....

**సెయింట్ ఆంథోని పాఠశాల విద్యార్థులు**



కంచరపాలెం: కాలానుగుణ వ్యాధుల పట్ల అవగాహన కలిగిస్తూ శనివారం పలు ప్రాంతాల్లో ఇంటింటా ప్రచారం చేశారు.. సెయింట్ ఆంథోని ఎయిడెడ్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఉండేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి వివరించారు. కన్నయ్య పేట, భానోజి నగర్, రామ్ నగర్ ప్రాంతాల్లో పర్యటించారు. సైన్సు ఉపాధ్యాయిని రోహిణి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని స్థానిక మహిళలకు సూచించారు. ఎన్. సి. సి అధికారి అంథోని పాల్, తెలుగు ఉపాధ్యాయులు సంజీవకుమార్, గణిత ఉపాధ్యాయులు కిషోర్ కుమార్, జయరాజు, విద్యార్థులు కరపత్రాలు పంచుతూ నినాదాలు చేశారు.

### రుషికొండ బీచ్ వద్ద
# ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీన్ అప్ 2018



విశాఖపట్నం: కోస్టల్ ఏరియాలో పెరుగుతున్న కాలుష్యాన్ని నివారించడంలో భాగంగా రుషికొండ బీచ్‌వద్ద వ్యర్థ పదార్థాలను శుభ్రపరిచే కార్యక్రమాన్ని కోస్ట్‌గార్డ్ కమాండర్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. తదనంతరం ఈయన మాట్లాడుతూ కోస్టల్ ఏరియాను ఏవిధంగా పరిశుభ్రంగా ఉంచాలి. దాని వలన కలిగే ఉపయోగాలు గూర్చి వివరించారు. కోస్టల్ ఏరియా పరిశుభ్రంగా ఉంటేనే మనం ఆరోగ్యకరంగా జీవించగలుగుతాం. సముద్రంలో నివసించే జలచరాలు ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా కోస్టల్ ఏరియాను శుభ్రంగా ఉంచాలి. ప్లాస్టిక్ సంచుల వాడకాన్ని పూర్తిగా అరికట్టాలి. ఆహ్లాదకరమైన వాతావరణం ఇచ్చే కోస్టల్ తీరాలు పరిశుభ్రంగా ఉంటే అనేకమంది సేదతీరడానికి ఈ ప్రదేశాలకు వస్తారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రాయూనివర్శిటీ ఉపకులపతి అనుమతితో ఐ.ఏ.యస్.ఇ. విభాగం నుండి స్టూడెంట్ అఫైర్స్ అసోసియేట్ డీన్ డా॥టి.షారోన్ రాజు నాయకత్వంలో విద్యార్థులు, పరిశోధకులు మరియు డా॥తిరుమలాంబ తదితరులు పాల్గొని రుషికొండ తీరప్రాంతంలో పేరుకుపోయి వున్న చెత్తను శుభ్రం చేయడం జరిగింది. కోస్టల్ గార్డ్‌కు చెందిన ఉద్యోగులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు.

# పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాధ్యం

**జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి**



కంచరపాలెం: పరిసరాల పరిశుభ్రతతోనే దోమల నివారణ సాద్యమని జీవీఎంసీ జోన్ -4 కమిషనర్ ఎస్ .రమణమూర్తి పేర్కొన్నారు . ఈమేరకు జీవీఎంసీ 40వ వార్డు పరిధి జ్యోతి నగర్ మహారాణి వీధి వద్ద ప్రతిభ మోడల్ స్కూల్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం కీటక జనిత వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు.

పరిసరాల పరిశుభ్రత వలన కలిగే ప్రయోజనాలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేసారు . ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వ్యాధికి కారణమైన క్రిమి అతి సూక్ష్మమైందని ఈ వైరస్ ఏడిస్ , ఈజిప్టి జాతి దోమల ద్వార రోగగ్రస్తుల నుండి ఆరోగ్య వంతులకు సంక్రమిస్తుందన్నారు.

ఈ దోమలు సాదారణంగా పగటి పూట కుడతాయని, ఈ వ్యాది సోకినవారికి వున్నట్లుండి తీవ్రమైన జ్వరం రావటం, తలనొప్పి ముఖ్యంగా నొసటిపై ఎక్కువగా నొప్పి ఉంటుందని అలాగే కీళ్ళ నొప్పులు, ఒంటిపై ఎర్రటి దద్దుర్లు రావడం వ్యాధి లక్షణలన్నారు . కొన్ని జాగ్రత్తలు పాటిస్తే వ్యాధి బారిన పడకుండా ఉండొచ్చని అన్నారు.

ముఖ్యంగా ఇంటి లోపల బయట నీరు నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలని అదే విదంగా వాడకం నీటి తొట్టెలను ప్రతి మూడు రోజుల కొకసారి శుభ్ర పరుచుకోవాలని ఇంట్లో తప్పకుండా దోమల తెరను ఏర్పాటు చేసుకువలని జ్వరం వచ్చిన వెంటనే అశ్రద్ధ చేయకుండా రక్త పరిక్షలు చేసుకోవాలని సూచించారు .ముఖ్యంగా వారానికి రెండు రోజులు డ్రై డే పాటిస్తే దోమల నివారణ సాధ్యమన్నారు . అంతకుముందు మర్రిపాలెం మస్జిద్ వీధి , తదితర ప్రాంతల్లో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు అందజేశారు .

ఈ కార్యక్రమంలో డిప్యూటి డి.ఈ .ఒ ప్రేమ్ కుమార్ , మొనటరింగ్ అదికారులు అర్.వి.నర్సింహం , నమ్మి సాయి శంకర్ జీవీఎంసీ డి.ఈ ఎలక్ట్రికల్ ప్రత్యేక అదికారి శ్రీనివాష్ , శానిటరి ఇనస్పెక్టర్ రమణ , టీడీపి అర్బన్ జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి పొలమర శెట్టి శ్రీనివాసరావు , ప్రతిభ స్కూల్ డైరెక్టర్ డి.వి.శ్రీను , ఉపాధ్యాయులు ఎం .శ్రీను పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గున్నారు

# బయోమెట్రిక్ వ్యవస్థ ప్రారంభం



ఆంధ్ర విశ్వవిద్యాలయం: ఏయూ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన బయో మెట్రిక్ వ్యవస్థను ఏయూ వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు శనివారం ఉదయం ప్రారంభించారు.

కళాశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్ఎఫ్ ఐడి కార్డులను విద్యార్థులకు అందజేశారు. విద్యార్థుల హాజరు పూర్తి స్థాయిలో, వేగవంతగా నమోదు చేయడానికి ఈ వ్యవస్థ ఉపకరిస్తుందన్నారు.

సాంకేతికతను సద్వినియోగం చేసుకుంటూ పూర్తిస్థాయిలో వసతులను కల్పించడం జరుగుతోందన్నారు.

తొలి దశలో మహిళా ఇంజనీరింగ్ కళాశాల నుంచి కార్యక్రమం ప్రారంభించడం జరిగిందన్నారు.

కార్యక్రమంలో కంప్యూటర్ సెంటర్ సంచాలకులు ఆచార్య కె.వెంకట రావు, ప్రిన్సిపాల్ ఆచార్య ఎం.ప్రమీల దేవి,పరిశోధకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వర్సిటీలో ఘనగా ఇంజనీర్స్ డే వేడుకలు

**మోక్షగుండం అందరికీ ఆదర్శప్రాయుడు**



ఆంధ్రవిశ్వవిద్యాలయం: ఏయూలో శనివారం ఉదయం ఇంజనీర్స్‌డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఏయూ ఇంజనీర్స్ కార్యాలయం వద్దనున్న మోక్షగుండం విశ్వేస్వరయ్య విగ్రహానికి వీసీ ఆచార్య జి.నాగేశ్వర రావు పూలమాల వేసి అంజలి ఘటించారు. అనంతరం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మోక్షగుండం విశ్వేస్వరయ్యను ఆదర్శంగా తీసుకుని యువత ఎదగాలన్నారు.

కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఆచార్య పి.ఎస్ అవధాని, చీఫ్ ఇంజనీర్ ఎం.జి మాధవ బాబు, ఆచార్య వజీర్ మహ్మద్, జి.వి.ఆర్ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వీసీ నాగేశ్వర రావును ఇంజనీరింగ్ సిబ్బంది సత్కరించారు.

# విజయభాను

## సంపాదకీయం

## శాస్త్రవేత్తకు ఊరట

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో)లో రాకెట్ శాస్త్రవేత్తగా ప్రశస్తిగాంచిన నంబి నారాయణన్‌పై విదేశీ గూఢచారిగా ముద్రవేసి, వేధించిన కేసులో ఆయనకు యాభై లక్షల పరిహారం ఇవ్వాలనడమే కాకుండా, అనవసరంగా వేధింపులకు పాల్పడిన పోలీసు అధికారులపై దర్యాప్తు చేసేందుకు కమిటీ వేయాలని సుప్రీంకోర్టు ఆదేశాలు ఇవ్వడం ఊరట కలిగించేదిగా ఉన్నది. క్రయోజెనిక్ ఇంజన్‌ను తయారీలో నిమగ్నమైన ఆయనను, ఈ తయారీతో సంబంధమున్న మరికొందరిని తప్పుడు కేసులో ఇరికించి, మనోవేదనకు గురి చేయడం వల్ల ఆ పెద్ద మనిషి ఎంతో మానసిక వ్యథకు గురయ్యారు. మన దేశం క్రయోజెనిక్ ఇంజన్‌లను తయారు చేసుకొని క్షిపణి సామర్థ్యాన్ని పెంచుకోవడంలో కొన్ని దశాబ్దాలు వెనుకబడ్డది. శాస్త్రవేత్తను అరెస్టు చేయడం అనవసరంగా నిష్కారణంగా జరిగిందని, దీనివల్ల ఆయన తీవ్ర మానసిక వేదనకు, శారీరక హింసకు గురయ్యారని సుప్రీం కోర్టు స్పష్టంగా చెప్పింది. ఈయనను అరెస్టు చేసిన వేధించిన పోలీసులపై దర్యాప్తు చేయడానికి మాజీ న్యాయమూర్తి డి.కె. జైన్ నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీ వేయాలని ఆదేశించింది. తనపై నింద తొలిగిపోయినందుకు డెబ్బయి ఏండ్లు పైబడిన ఆ శాస్త్రవేత్త మనసు ఎంత తేలిక పడుతుందో మాటల్లో చెప్పడం కష్టం. శాస్త్రవేత్తను విదేశాలకు రహస్యాలను అమ్ముతున్నారనే నిరాధార ఆరోపణలు చేసి అరెస్టు చేసిన తరువాత ఆయన కుటుంబం బంధు మిత్రులకు దూరమై, సమాజం ముందు తలెత్తుకోలేక, ఆ కళంకం తొలిగి పోయే వరకు అనుభవించిన క్షోభ వర్ణనాతీతం. అత్యంత విపత్కర పరిస్థితుల్లో నంబి నారాయణన్ గుండె దిటవు చేసుకొని న్యాయం కోసం పోరాడారు. ఈ క్రమంలో అంచెలు అంచెలుగా సుప్రీంకోర్టును కూడా ఆశ్రయించవలసి వచ్చింది.

ఇస్రోలో పనిచేస్తున్న నంబి నారాయణన్‌ను, మరో శాస్త్రవేత్త శశికుమారన్‌ను కేరళ పోలీసులు 1994లో అరెస్టు చేశారు. క్రయోజెనిక్ ఇంజన్స్‌కు సంబంధించిన రహస్య పత్రాలను పాకిస్థాన్‌కు సరఫరా చేస్తున్నారనే ఆరోపణలను చేశారు. దీనిపై గగ్గోలు పుట్టడంతో అనతికాలంలోనే ఈ కేసును సీబీఐకి అప్పగించారు. ఇది తప్పుడు కేసని సీబీఐ తేల్చివేసింది. కేరళ పోలీసు లు, ఇంటలిజెన్స్ బ్యూరో అధికారులు వృత్తిధర్మం తో వ్యవహరించలేదని కూడా సీబీఐ అభిప్రాయపడ్డది. నంబి నారాయణన్ నిర్దోషిత్వాన్ని వివరించే సీబీఐ కేసు మూసివేత నివేదికను 1996లో కోచి న్యాయస్థానం ఆమోదించింది. కానీ 1996 లో కేరళ ప్రభుత్వం పునర్వి చారణకు ఆదేశించింది. దీనిని సుప్రీం కోర్టు1998లో కొట్టివేసింది. తనకు జరిగిన క్షోభకు కోటి రూపాయల పరిహారం చెల్లించాలని నంబి నారాయణన్ మానవ హక్కుల కమిషన్‌ను ఆశ్రయించారు. ఆయనకు పది లక్షల పరిహా రం అందచేయాలని మానవహక్కుల కమిషన్ ఆదేశించింది. ఈ ఆదేశాన్ని 2012లో కేరళ హైకోర్టు సమర్థించింది. కానీ తప్పుడు కేసు పెట్టి వేధించిన పోలీసు అధికారులపై చర్య తీసుకోవాలనే ఆయన అభ్యర్థనను హైకోర్టు తోసిపుచ్చిం ది. దీంతో ఆయన సుప్రీం కోర్టు తలుపు తట్టవలసి వచ్చింది. నంబి నారాయణన్‌కు న్యాయం జరిగేందుకు 24 ఏండ్లు పట్టింది. కానీ చివరికి న్యాయం జయించడమే హర్షించవలసిన విషయం. అత్యంత క్లిష్ట సమయంలో నంబి నారాయణన్‌కు మద్దతుగా నిలబడిన తోటి శాస్త్రవేత్తలు కూడా అభినందనీయులే. దోషం ఏ కొద్ది మంది అధికారులది మాత్రమే. కానీ మన దేశంలో అనేక మంది అధికారులు, న్యాయ వ్యవస్థ, ఇతర వ్యవస్థలు సక్రమంగా వ్యవహరించడం వల్లనే ఈ అచంచల దేశభక్తుడికి న్యాయం లభించింది.

పాశ్చాత్య దేశాలకు దీటుగా సకల రంగాలలో మన దేశం నిలదొక్కుకోవడానికి ఆనాటి విధానకర్తలు, శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు చేసిన కృషి సామాన్యమైనది కాదు. వారికి దార్శనికుడైన తొలి ప్రధాని నెహ్రూ స్ఫూర్తినిచ్చేవారు. అయితే మన దేశం సొంత కాళ్ళ మీద నిలబడకుండా అడ్డుకునేందుకు విదేశీ శక్తుల కుట్రలు కూడా ఆనాటి నుంచే సాగుతున్నాయి. భారత అణు కార్యక్రమ పితామహుడిగా పేరొందిన హోమీ భాభా విమాన ప్రమాదంలో మరణించారు. దీంతో మనదేశ అణు కార్యక్రమం కొన్నేండ్ల పాటు వెనుకబడ్డది. భారత అంతరిక్ష కార్యక్రమానికి పునాదులు వేయడమే కాకుండా, దేశ సర్వతో ముఖాభివృద్ధికి అహరహం కృషి చేసిన విక్రం సారాభాయి అనుమానాస్పద పరిస్థితుల్లో మరణించారు.

## విఆర్‌ఓల సమస్యల సాధనకు వైయస్సార్ పార్టీ మద్దతు

విజయనగరం: పదోన్నతలు, ఇతర న్యాయమైన సమస్యలు పరిష్కారం కొరకు పోరాటం చేస్తున్న ఆంధ్రప్రదేశ్ విలేజ్ రెవిన్యూ (విఆర్ఓ) అధికారులు చేస్తున్న పోరాటానికి వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ తమ సంపూర్ణమద్ధతు తెలియజేస్తుందని జిల్లా రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జిశ్రీనివాసరావు (చినశ్రీను) విఆర్‌ఓలకు హామీ ఇచ్చారు.శనివారం కలక్టరు కార్యాలయం ఎదుట విఆర్‌ఓలు నిర్వహిస్తున్న ధర్నా శిభిరంలో పాల్గొని వారికి తన మద్దతు తెలియ జేశారు. ప్రజల సమస్యలుపైన, ప్రభుత్వ ఉద్యోగులు తమ హక్కులకోసం నిర్వహించే ఉద్యమాల కు వైయస్సార్ కాంగ్రెస్ పారీమెల్లవేళలా అండగా ఉంటుందని శ్రీనివాసరావు హామీఇచ్చారు.

రాష్ట్ర వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ అద్యక్షులు వైయస్‌జగన్‌మోహన్‌రెడ్డి త్వరలో జిల్లాలో ప్రజాసంకల్ప పాదయాత్ర నిర్వహించనున్నారని ఆ సందర్భంలో విఆర్‌ఓ ల సమస్యలు జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకు వెళ్తామని విఆర్‌ఓలకు ఆయన హామీ ఇచ్చారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 2019 ఎన్నికలలో అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రాదాన్యత ఇస్తామని మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) విఆర్‌ఓలకు బరోసా ఇచ్చారు.

## సుమారు 6లక్షల విలువైన ఖైనీ గుట్కా లారీ సీజ్



విజయనగరం: క్యాన్సర్, గుండెపోటు, తదితర శ్వాసకోశవ్యాధులకు కారకమైన ఖైనీ, గుట్కా ప్యాకెట్లను నెల్లూరు జిల్లా కావలికి ఒరిస్సానుంచి లారీలో అక్రమంగా తరలిస్తున్న సమాచారం అందుకున్న శ్రీకాకుళం విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఎస్పీ టి.హరికృష్ణ పూసపాటి రేగ పోలీసుల సహకారంతో పట్టుకున్నారు. ఒరిస్సా రాష్ట్రం గంజాం జిల్లా గిరిసోల గ్రామానికి చెందిన లారీ డ్రైవర్ కొణతాల వాసుదేవరెడ్డి 5లక్షల 71వేల రూపాయలు విలువగల 1300 కిలోల నిషేదిత గుట్కా, మరియు రాజాఖైనీ 30 ప్లాస్టిక్ బేగుల్లో తరలిస్తుండగా విజయనగరం జిల్లా పూసపాటిరేగ గ్రామ సమీపాన జాతీయరహదారిపై వలపన్ని పట్టుకున్నారు. సంబంధిత లారీ, సరుకును సీజ్‌చేసి కేసును నమోదు చేశామని డిప్యూటి ఎస్పీ భార్గరావు తెలిపారు. ఈ దాడిలో ఇన్సక్టర్లు జి.చంద్ర, కె.కృష్ణ తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## ఓజోన్‌పై వ్యాసరచన, చిత్రలేఖన పోటీలు

విజయనగరం: ఓజోన్ పరిరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు అంశంపై వ్యాసరచన, చిత్రలేఖల పోటీలను నిర్వహిస్తున్నామని జిల్లా విద్యాశాఖాధికారి జి.నాగమణి తెలిపారు. ఈనెల 16వ తేదీజరిగే ప్రపంచ ఓజోన్ దినోత్సవ కార్యక్రమం సందర్భంగా 6వ తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థిలకు మరియు ఇంటర్ విద్యార్థులకు ఈ పోటీలు నిర్వహిస్తున్నామని ఆమె తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్స్ మహారాజా కళాశాలలో 16వ తేదీ ఉదయం 10 గంటలకు జరిగే ఈ పోటీలకు విద్యార్థులను సిద్ధం చేయాలని కోరారు. ఇతర వివరాలకు 94413 06659 నెంబరుకు సంప్రదించవచ్చని ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## గ్రంథాలయాలు పవిత్ర దేవాలయాలు

విజయనగరం: గ్రంథాలయాలు పుస్తకాలు కొలువైయున్న పవిత్ర దేవాలయాలు అని జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బొద్దుల నరసింగరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం విజయనగరం పట్టణశాఖ ఆధ్వర్యంలో కొత్తఅగ్రహారం శారదావిద్యాపీఠ్‌లో జరిగిన గాడిచర హరిసర్వోత్తమరావు జయంతిఉత్సవంలో పాల్గొని మాట్లాడుతూ గ్రంథాలయ ఉద్యమం కోసం, వయోజన ఉద్యమం కోసం, స్వాతంత్ర్య ఉద్యమం కోసం కృషిచేసిన గాడిచర్లను నేటి యువత ఆదర్శప్రాయంగా తీసుకోవాలని అన్నారు. గ్రంథాలయాలును నేటి యువత ఉపయోగించుకుంటే ఉన్నత శిఖరాలు చేరుకునేందుకు చక్కని అవకాశం ఉందని అన్నారు. గాడిచర్ల చిత్రపటానికి సంఘం పట్టణశాఖ అధ్యక్షులు సముద్రాల గురుప్రసాద్, జమ్మబంగారంలతో కలసి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షురాలు సుభద్రాదేవి, మండల తెలుగు యువత అధ్యక్షులు కెంగువ శ్రీనివాసరావు, ప్రధానకార్యదర్శి గంటా పోలినాయుడు, పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు కె వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి దాత: మోక్షగుండం

### : ఎంఎల్‌సి కోలగట్ల వీరభద్ర స్వామి



విజయనగరం: ప్రజలకు మౌలిక వసతు కల్పనకు ఇంజనీరింగ్ రంగం ఎంత ప్రధానమైందని నిరూపించిన గొప్ప మనిషి, నేటితరానికి స్ఫూర్తిదాయకమని మోక్షగుండం విశ్వేశ్వరయ్య అని ఎంఎల్‌సి.కోలగట్ల వీరబధ్రస్వామి అన్నారు. విశ్వేశ్వరయ్య జయంతి సందర్భంగా జాతీయ ఇంజనీర్ల దినోత్సవం సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఇంజనీరింగ& రంగంలో విశిష్ట సేవలు చేస్తున్న రామచంద్రరావు, బలివాడ రాజేంద్రప్రసాద్, బలగాం శ్రీనివాసరావు, వడ్లపూడి రాజ్‌కుమార్, అను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైయస్సాఆర్ సి.పి.మండల, నగర, జిల్లా నాయకులు ఇంజనీర్ల విధివిధానాలపై ప్రసంగించారు.

ఇందులో ఆశపువేణు(పార్టీ మండల అధ్యక్ష్యులు), నడిపేన శ్రీనివాసరావు, సీనియర్ కౌన్సిలర్ కేదారశెట్టి సీతారామ్మూర్తి, రాష్ట్ర బి.సి.సెల్ ప్రధాన కార్యదర్శి బొద్దాన అప్పారావు, జిల్లా యువజన విభాగం అధ్యక్షులు సంగంరెడ్డి బంగారునాయుడు తదితరులు పాల్గొన్నారు.

## కవి సమయం

### సూర్యదేవ దండం

శిరస్సొంచి మొక్కేము సూరుడుకి
సరస్సులో గంగతో - దోసెళ్ళు నీళ్ళతో
దయ సూపవయ్యా స్వామి
క్వారీ కొండల్లో - రాళ్ళ బరువు పనివున్నా?
కందకాలు తవ్వుల్లో - గునపాలు చేతున్నా?
బుగ్గి, బురదల్లో - ఒడలిరగ శ్రమగున్నా?
తోడు, నీడ - నీదేనయ్యా...
పనిలో మునిగితే - వేళ్ళెంటో తెలియదు
పగలంత వెలుగుతో - పనితలపే వుండును
వెలుతురు సోకి - శ్రమలే వేగం
పనిలో చేతులు - శ్రమకే భాగం.
గమ్మెత్తు గున్నది - ఈ పొద్దు పొద్దా...
గుంకుపోతున్నావా - పొద్దంత వెలుగుతో...
పొద్దు మునిగేవరకు - ముద్దుల పొద్దా...
పొద్దల్ల పాటుతో - మాసద్దా...
పుడమి నందు పుట్టాము - శ్రమ కోరి
శ్రమలుతోను - పుణ్యానికేగి
సట్టెలతో సల్లంది - ఉట్టెలతో పట్టుకొని
పొద్దుటేళ గూడిడిచి - బయవెళ్ళేము
మల, మల - ఎండలోన
చెమటలతో - ఎంతైన
తప్పదు సుమా...
ఈ పాటు?
నడుచును సుమా...
మా తోటు?
ఎగుడు, దిగుడు కొండైనా...
బండ బరువు లావైనా...
పనిభారం - మాదే కాదా?
సూర్యస్వామి...
సూర్య దేవ...

...కవితా రచన
మజ్జి శ్యామసుందరరావు
సెల్ నెం : 9290839512

## పంచాంగం

మాసం : భాద్రపద తిథి : సప్తమి సా.6.13; అనూరాధ ఉ.6.17; మ.వ.12.14ల 1.56.

ఆదివారం 16-09 -2018

**మేషం** : మీ వాగ్ధాటి, నిజాయితీలు ఎదుటివారిని ఆకట్టు కుంటాయి. ద్విచక్ర వాహనంపై దూర ప్రయాణాలు మంచిది కాదు. **వృషభం** :బంధు మిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. మీ శ్రీమతి సలహా పాటించడం వల్ల ప్రయోజనం ఉంటుంది. దీర్ఘకాలికంగా ఆగిపోయిన ధనం చేతికి వస్తుంది. లక్ష్య సాధనపై దృష్టి పెట్టడానికి సరైన సమయం. స్థిరాస్తుల అభివృద్ధి, కొనుగోలు యత్నాల విషయాలలో పునరాలోచన అవసరం. **మిథునం** :ఆర్థిక పరిస్థితి నిరాశ పరుస్తుంది. వృత్తి, వ్యాపారాలు సజావుగా సాగుతాయి. దీర్ఘకాలిక రుణాలు తీరుస్తారు. బంధు మిత్రుల నుంచి విమర్శలు ఎదుర్కొంటారు. **కర్కాటకం** : మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. నిరుద్యోగలకు ఇంట ర్వ్యూలలో మెళుకవ అవసరం. ఖర్చులు అధిక మవుతాయి. **సింహం** :ఆత్మీ యుల మధ్య కానుకలు పరస్పరం ఇచ్చిపుచ్చు కుంటారు. నూతన వ్యాపా రాలలో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. అవగాహన లేని విషయాలకు దూరంగా ఉంటే మంచిది. దంపతుల మధ్య కొత్తకొత్త విషయాలు చర్చకు వస్తాయి. స్త్రీలకు పరిచయాలు, వ్యాపకాలు అధిక మవుతాయి. **కన్య** : వ్యాపారాల్లో గణనీయమైన పురోభివృద్ధి సాధిస్తారు. నిరుద్యో గులు ఇంటర్వ్యూల్లో రాణిస్తారు. మీ శ్రమకు తగిన గుర్తింపు, ప్రతిఫలం లభిస్తాయి. మీ మాటకు ఇంటా బయటా ఆదరణ పెరుగుతుంది. చేపట్టిన పనుల్లో స్వల్ప ఆటంకాలు ఎదుర్కొంటారు. మీ వాహనం ఇతరులకిచ్చి ఇబ్బంది లెదు ర్కొంటారు. **తుల** : నూతన పరిచయాలు, సంబంధ బాంధవ్యాలు మీ పురో భివృద్ధికి ఎంతగానో సహకరిస్తాయి. వృత్తి వ్యాపారాలలో ఆటంకాలను అధిక మిస్తారు. స్త్రీలకు ఆరోగ్యంలో మెళకువ అవసరం. నిరుద్యోగులకు అశా జనకం. **వృశ్చికం** : స్త్రీలు పని దృష్ట్యా ఒత్తిడి, చికాకులకు ఎదు ర్కొంటారు. ఏ విషయంపై అయినా స్పందించే ముందు పరిణామాలు ఎలా ఉంటాయో మరొక్కసారి ఆలోచించండి. నిరుద్యోగులు నిరాశ, నిస్పృహలకు లోనవు తారు. **ధనుస్సు** : స్త్రీలు, గృహోపకరణాలకు కావలసిన వస్తువులను కొనుగోలు చేస్తారు. **మకరం** : మీ అభిప్రాయాలకు తగిన వ్యక్తితో పరిచయా లేర్పడ తాయి. స్వయంకృషితో వ్యాపారాలలో బాగా రాణిస్తారు. మీ సంతానంతో ఉల్లాసంగా గడుపుతారు. **కుంభం** : వృత్తి కళా రంగాలలో మీ ప్రాధాన్యత అధికమవుతుంది. అనుకోని మార్పులు ఏర్పడటంతో రోజువారీ మీ కార్య క్రమాలు సకాలంలో జరుగక అసహనం పెరుగుతుంది. **మీనం** : ఇంటా బయటా కూడా తలపెట్టుకున్న పనులకు ఆటంకాలు తప్పక పోవచ్చు. ప్రచార సాధనాలు, రవాణా రంగాల్లో మీ పెట్టుబడులు సత్ఫలితాల నిస్తాయి. స్థిర చరాస్తుల అభివృద్ధికి ప్రణాలికలు సిద్ధం చేస్తారు.

## గీతంలో ఘనంగా ఇంజనీర్స్ డే వేడుకలు



సాగర్‌నగర్ : సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ 158వ జయంతి సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం శనివారం ఆయనకు ఘన నివాళులర్పించింది. విశ్వవిద్యాలయంలోని విశ్వేశ్వరాయ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు, ప్రొ వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ కె.లక్ష్మీప్రసాద్,జిమ్‌సర్ ప్రిన్సిపాల్ ఎస్.పి.రావు, స్కూల్ ఆఫ్ లా డైరక్టర్ వై.సత్యానారాయణ,సైన్ అసిస్టెంట్ ప్రిన్స్‌పాల్ ప్రొఫెసర్ రాజగోపాల్, వైస్-ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి.ధర్మరాజు, సివిల్ ఇంజనీరింగ్ విభాగం అధిపతి ప్రొఫెసర్ కె.వి.రమేష్, ఎమ్,రమేష్ సీనియర్ ప్రొఫెసర్లు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని మోక్షగుండం విశ్వేశ్వరాయ విగ్రహం వద్ద పుష్పగుచ్ఛాలు ఉంచి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాద రావు, మాట్లాడుతూ స్వలాభాపేక్ష లేకుండా దేశ ప్రగతిని కోరి సర్ మోక్షగుండం విశ్వేశ్వరాయ పలు ఆనకట్టలను నిర్మించారని కొనియాడారు. దేశానికి ఇంజనీరింగ్ నిపుణులు వెన్నెముక లాంటి వారని యువత అంకితభావంతో ఈ రంగంలో నిపుణత సాధించాలన్నారు.

## పాజిటివ్ కేసు గుర్తిస్తే 100 గృహాల వరకు ఫాగింగ్, స్ప్రే చేయండి



విశాఖపట్నం : పాజిటివ్ కేసు గుర్తిస్తే ఆ ఇంటి చుట్టు ప్రక్కల 100 గృహాలకు ఫాగింగ్, స్ప్రేయింగ్ నిర్వహించాలని జివియంసి కమిషనర్ హరినారాయణన్ పేర్కొన్నారు. శనివారం 33వ వార్డు శ్రీనగర్, నందగిరినగర్ లలో పర్యటించి జ్వర బాధితుల కుటుంబాలను పరామర్శించారు. 33వ వార్డు శానిటరీ ఇన్‌స్పెక్టర్ శివకుమార్ విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించడాన్ని గుర్తించి సస్పెండ్ చేశారు. అదేవిధంగా సక్రమంగా పారిశుధ్య కార్యక్రమాలు పర్యవేక్షించని శానిటరీ మేస్త్రి దేముడుకు నెల జీతం కట్ చేసి ఛార్జి మెమో జారీ చేయాలని ఆదేశించారు. మలేరియా బృందాలు ఇంటింటికి వస్తున్నది లేనిది అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. డోర్-టు-డోర్ చెత్త సేకరణకు సిబ్బంది వస్తున్నది లేనిది అడిగి తెలుసుకొన్నారు. వార్డు లోని అన్ని గృహాలలో ఏక్టివ్-ప్యాసివ్ సర్వయిలెన్స్ నిర్వహించాలని ఆదేశించారు.

వార్డులో లభించిన డెంగ్యూ లార్వాను పరిశీలించారు. ఆర్చివీధిలో గెదెలను పెంచుతూ, పేడ, చెత్తను గెడ్డలో వేస్తున్న యజమానికి పదివేల రూపాయలు జరిమాన విధించారు.

అన్ని కాలువలను పరిశుభ్రం చేయాలని, చెత్తను వెంటనే తొలగించాలని ఆదేశించారు. పర్యటనలో అదనపు కమిషనర్ (ఫైనాన్స్) ఎస్ ఎస్ వర్మ, జోనల్‌కమిషనర్ రమణమూర్తి, ఏ.యం.ఓ.హెచ్ డా.మురళీమోహన్, మలేరియా అధికారి రామచంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ పాండురంగ తదితరులు పాల్గొన్నారు.

# ఉన్నతాధికారులు గ్రామాలలో పర్యటన



యానాం: నియోజకవర్గంలోని పలు గ్రామలను పుదుచ్చేరి ఉన్నతాధికారులు పరిశీలించారు. శనివారం ఉదయం స్థానిక పరిపాలనాధికారి కార్యాలయం నుండి సైకిళ్ళుపై జిఎంసి బాల యోగి కాలనీ, ఓల్డ్‌రాజీవ్‌నగర్, ఫ్రాన్స్‌తిప్పలలో పర్యటించి ఆయా గ్రామాలలోని సమస్యలను తెలుసుకున్నారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ కిరణ్‌బేడి ఆదేశాలమేరకు మినీ ఫిషింగ్ హార్బర్ ప్రారంభోత్సవానికి విచ్చేసిన పుదుచ్చేరి పర్యాట కశాఖ కార్యదర్శి పి. పార్థిబన్ ప్రజాపనుల శాఖ చీఫ్ ఇంజనీర్ షణ్ముఖ సుందరం, మత్స్యశాఖ డైరెక్టర్ మునుసామి, పరిపాలనాధికారి దువ్వూరి సుబ్రమణ్యేశ్వరరావులు ఆ గ్రామాలలో పర్యటించారు. ప్రధానంగా గ్రామాలలోని డ్రైనేజ్ సమస్య, త్రాగునీటి సమస్య, అధికారుల దృష్టికి ప్రజలు తీసుకువచ్చారు. ప్రజలు ఇచ్చిన విజ్ఞప్తులను గవర్నర్, ప్రభుత్వ దృష్టికి నివేదించనున్నట్లు అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో విద్యాశాఖ అధికారి కాలేసాయినాథ్, ఆర్ఎఒ కార్యాలయం సూపరింటెండెంట్ పి. సూర్య నారాయణ, రేకాడి కృష్ణమూర్తి, ఆదిద్రావిడ ఎడి లంకా లోవరాజు, పలువురు అధికారులు, ఆయా గ్రామాల పెద్దలు తదితరుల పాల్గొన్నారు.

# ఆంధ్రామాదిరిగా పెట్రోల్, డీజల్ ధరలు తగ్గించాలి

యానాం: కేంద్ర పాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని ఆంధ్రామాదిరిగా పెట్రోల్, డీజల్ ధరలను తగ్గించేలా పుదుచ్చేరి ప్రభుత్వం చర్యలు చేపట్టాలని పెట్రోల్ బంక్ యాజమాన్యం వినియోగదారులు పుదుచ్చేరి ఆరోగ్య శాఖ మంత్రి మల్లాడి క్రిష్ణారావుకు విజ్ఞప్తిచేశారు. ఎర్రాగార్డెన్స్‌లోని మంత్రి మల్లాడి స్వగృహంలో ఆయనను కలిసి విజ్ఞప్తిచేశారు. ఇటీవల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్రోల్, డీజల్‌పై రెండు రూపాయల చొప్పున ధరలు తగ్గించడంతో యానాంలో ఉన్న పెట్రోల్ బంక్‌లకు ఆయిల్ కొనుగోలుకు రావడంలేదని దీనివలన అమ్మకాలు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆయన దృష్టికి తీసుకువచ్చారు. గతంలో పెట్రోల్, డీజల్ కొనుగోలులో ఆంధ్రా కన్నా యానాంలో రూ. 7 తక్కువ ఉండటంతో కొనుగోలుదారులు యానాంకు అధిక సంఖ్యలో తరలివచ్చావరని ప్రస్తుతం ఈ పరిస్థితి కనిపించడంలేదన్నారు. యానాం వినియోగదారుల సౌకర్యార్థం పుదుచ్చేరి ప్రభుత్వం రెండు రూపాయలు తగ్గించేలా కేంద్ర ప్రభుత్వం నుండి అనుమతులు తీసుకోవాలన్నారు. ఈ విషయంపై ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్ళి మూడు నెలలో సమస్యకు పరిష్కారం కనుగొంటానని మంత్రి మల్లాడి పెట్రోల్ బంకుల యాజమాన్యాలకి హామీఇచ్చారు. ధరల తగ్గించకపోతే ఆందోళనకు దిగ్గవలసి వస్తుందని వినియోగదారులు మంత్రికి వివరించారు. ఈ కార్యక్రమంలో పెట్రోల్ బంకుల యాజమాన్యం, వినియోగదారులు, తదితరుల పాల్గొన్నారు. ఈ విషయంపై పరిపాలనాధికారి దవులూరి సుబ్రమణ్యేశ్వరరావుకు వినతిపత్రం సమర్పించనున్నట్లు తెలిపారు.

### తెలుగునాడు స్టూడెంట్స్ ఫెడరేషన్ మరియు తెలుగుయువత ఆధ్వర్యంలో

# చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం



విజయనగరం: ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి యువ నేస్తం కార్యక్రమానికి వెబ్ సైట్లో దరఖాస్తుల నమోదు ప్రారంభించిన సందర్భంగా శనివారం ఉదయం 10.30 గంటలకు కోట జంక్షన్ వద్ద జిల్లా తెలుగుయువత, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షులు కర్రోతు నరసింగరావు, వేమలి చైతన్య బాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద నారా చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథిలుగా పాల్గొన్న శాసన సభ్యురాలు మీసాలగీత, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు ప్రసాద్ మాట్లాడుతూ యువనేస్తం కేవలం నిరుద్యోగులకు భృతి ఇచ్చి సరే సరిపెట్టే కార్యక్రమం కాదు, గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన గౌరవ మంత్రివర్యులు నారా లోకేష్, కమిటీ విస్తృతంగా చర్చించి, పరిశీలన చేసి యువతని శక్తివంతం చేసే విధంగా వారికి మంచి భవిష్యత్తు ఉండే విధంగా ఉద్యోగ, ఉపాధి, వ్యాపార అవకాశాలు పెంపొందించే విధంగా రూపొందించబడిన కార్యక్రమం అనీ, అత్యంత సులభంగా ఆధార్‌తోనే నమోదు చేసుకోవచ్చని, యువత అంతా సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కనకల మురళీ, ఎఎంసి చైర్మన్ సైలాడ త్రినాధరావు, జడ్‌పిటిసి తుంపల్లి రమణ, గ్రంధాలయ సంస్థ చైర్మన్ బొద్దుల నరసింగరావు, తెలుగుయువత నాయకులు పాగిరి పైడిరాజు, సురేంద్ర, భాషా, పోలినేటి మహేష్, తోలాపి మోహనరావు, గోల్లకోట శివ, పిన్నిని సూర్యనారాయణ, కింగ్ శ్రీను, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు గోగుల ప్రణయ్, భానుప్రకాష్, భరత్, లోకేష్, పార్టీ నాయకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# సిండికేట్ బ్యాంక్‌లో హిందీ భాషాదినోత్సవం



విశాఖపట్నం: సిండికేట్ బ్యాంక్ ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నం నందు హిందీ దినోత్సవమును శనివారం విశాఖ రీజనల్ మేనేజర్ ఎం. విజయబాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హిందీపై 5 రకాల పోటీలను నిర్వహించి విజయం సాధించిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. డిప్యూటీ మేనేజర్ వి. కేశవమూర్తి, విశాఖపట్నం ఎంహెచ్ఎ సెంట్రల్ హిందీ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ అఫీషియల్ లాంగ్వేజ్ లెక్చరర్ డాక్టర్ రీటా త్రివేధి చేతులమీదుగా బహుమతులు మరియు సర్టిఫికేట్స్ అందజేసారు. ఈ కార్యక్రమంలో మిడ్ కార్పొరేట్ బ్రాంచి ఎజిఎం బి. వెంకటరామ నరసయ్య, మేనేజర్ డి. బాలకృష్ణ మరియు బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

## యువనేస్తంను సద్వినియోగం చేసుకోవాలి

తాళ్లరేవు: నిరుద్యోగ యువతీ, యువకుల కోసం ఏర్పాటుచేసిన యువనేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని తాళ్లరేవు ఎంపిపి టేకుమూడి అనంతలక్ష్మి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో ముఖ్యమంత్రి యువనేస్తం అన్‌లైన్ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలంయలో జడ్‌పిటిసి సభ్యురాలు పి. రామలక్ష్మి, కేకును కట్‌చేసి కార్యకర్తలకు పంచారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మందాల గంద సూర్యనారాయణ, టేకుమూడి లక్ష్మణరావు, దున్నా సత్యనారాయణ, కె. త్రిమూర్తులు, నిమ్మకాయల సత్యనారాయణమూర్తి, జి. ప్రసాదుబాబు, ఎంపిటిసీలు తదితరుల పాల్గొన్నారు.

# ఘనంగా పంపాసరోవరంలో జల హారతి



అన్నవరం: తూ.గో.జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం పంపాసరోవరంలో ఘనంగా జల హారతి కార్యక్రమంను ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల.సుబ్బారావు, తుని మార్కెట్ కమిటీ చైర్మెన్ యనమల.కృష్ణుడు ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల మాట్లాడుతూ నదులు, నీటి వనరులతో ముడిపడి ఉన్న మన అనుభందాన్ని తెలియజేస్తూ నీటిని పూజించే మన సంస్కృతిని గుర్తు చేస్తు ప్రతీ సంవత్సరం జల హారతి కార్యక్రమాన్ని చేసుకొంటు న్నామన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈవో ఎమ్.జితేంద్ర, పాలకమండలి సభ్యులు యనమల.రాజేష్, మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి. సత్యనారాయణ,టిడిపి టౌన్ ప్రెసిడెంట్ వీర్ల. సూరిబాబు, రాజాల.చిట్టిబాబు, మడ్డు.వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

## బేసిక్ హెల్త్ కేర్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరము

తుని: తూ.గో.జిల్లా తుని డిగ్రీ కళాశాలలో శనివారము ఎన్ఎస్-ఎస్ ప్రోగ్రామ్ మరియు రెడ్ క్రాస్,బేసిక్ హెల్త్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆద్వర్యంలో రక్తదాన శిబిరము ఏర్పాటు చేయడమైనది.ఈ కార్యక్రమంలో సుమారు 100 విద్యార్థులు ఈ రక్తదాన శిబిరములో పాల్గొని రక్తదానం చేసారు.ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ తుని బ్రాంచ్ సెక్రటరీ నేరెళ్ళ.సత్యనారాయణ, కుసుమంచి. రామేశ్వర రావు, జిల్లా కమిటీ సభ్యులు ఆకెళ్ళ.శాస్త్రి మరియు జిల్లా రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంకు సిబ్బంది మరియు బిహెచ్ ఎమ్ పిఎ రాష్ట్ర అధ్యక్షుడు కరెళ్ళ.గణపతిరావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పదిలం. బెన్నబాబు, రాష్ట్ర డెవలప్‌మెంట్ కమిటీ చైర్మెన్ మల్లాడి. ఈశ్వరరావు, రాష్ట్ర కోశాధికారి యండపల్లి.నాగేశ్వరరావు మరియు డిగ్రీ కళాశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## అప్పన్నను దర్శించుకున్న ప్రముఖులు

విశాఖపట్నం: సింహాచలం శ్రీ వరహాలక్ష్మీనరసింహ స్వామివారిని శనివారం ప్రముఖులు దర్శించుకున్నారు. స్వామిని దర్శించుకున్న వారిలో శ్యామప్రసాద్ చౌదరీ ఐ ఆర్ ఎస్ ప్రిన్సిపల్ చీఫ్ కమీషనర్ ఇన్కమ్ టాక్స్ మరియు రాజేంద్రకుమర్ ఐ ఆర్ ఎస్ ప్రిన్సిపల్ కమీషనర్ ఆంధ్ర, తెలంగాణ దర్శించుకున్నారు. ముందుగా ఆలయ అధికారులు వీరికి పూర్ణకుంభ స్వాగతం పలుకగా అంతరాలయంలో ప్రత్యేక అర్చనలు జరిపారు. అనంతరం కప్పస్తంబ ఆలింగనం చేసుకోగా బేడా మంటపంలో వైదికులు అశీర్వచనం పలుకగా ఆలయ అధికారులు వీరికి స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు.

## శ్రీ విశ్వకర్మ జయంతి మహోత్సవం

పెద్దాపురం: స్థానిక శ్రీ కామాక్షి ఏకాంబరేశ్వర, శ్రీ విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి దేవస్థానంలో 17వ తేది సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీ విశ్వకర్మ జయంతి ఉత్సవాలు జరపనున్నట్లు దేవసా&థనం కమిటీ అధ్యక్షులు డాక్టరఎ తాళాబత్తు సాయి తెలిపారు. జ్యోతిప్రజ్వలనను ఉపముఖ్యమంత్రి , హెూంమంత్రి చినరాజప్ప చేయుదురని తెలిపారు. ముఖ్యఅతిధులుగా చైర్మన్ రాజా సూరిబాబురాజు, కమీషనర్ శేషాద్రి, సత్తి వరప్రసాద రెడ్డి, కౌన్సిలర్ రాయవరపు వరలక్ష్మి, 17వ వార్డు కౌన్సిలర్ తాళాబత్తుల ఉదయభాస్కర కామేశ్వరి, ఎంఇఒ గుడివాడ వెంకటరామ, దుర్గాప్రసాద్, శ్యామదేవి దంపతలు హాజరు కాగలరని సాయి తెలిపారు. ఈ సందర్భంగా వడ్రంపనిచేసిన కాకినాడ వీర్రాజు, కమ్మపనిచేసిన అలుగోలు సత్యనారాయణ, ఇత్తడి పనిచేసిన రామోజుబ్రహ్మం, శిల్పి, కొండపల్లి సత్తిరాజు, బంగారు పనిచేసిన లంక సూర్యనారాయణలను సన్మానించనున్నట్లు సాయి తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అర్చకులైన బ్రహ్మశ్రీ తాళాబత్తుల వీరబద్రాచార్యులు పర్యవేక్షించెదరని సాయి తెలిపారు.

# పోర్టు కార్యాలయంలో స్వచ్ఛభారత్

కాకినాడ : కేంద్రప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం శనివారం పోర్టుకార్యాలయంలో నిర్వహించారు. కాకినాడపోర్టు మరియు, స్పెషల్ ప్రొడక్షన్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాకినాడ పోర్టు అధికారి ధర్మశాస్త్ర, ఎస్‌పిఎఫ్ కమాండెంట్ డిఎస్ఏ.భాషా,సూపరింటెండెంట్ ఇంజనీర్ రాఘవరావు, కాకినాడ ఎస్‌పిఎఫ్ డిఎస్పీ కె. సుధాకరరావు,ఎస్సై.వై కేశవరావు తదితరులు పాల్గొని పరిసరాలను పరిశుభ్రం చేసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోదీ చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని పోర్టు కార్యాలయ ఆవరణలో నిర్వహంచడం జరిగిందని విధులతో పాటు ,పర్యావరణ పరిశుభ్రత కొరకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ,కాకినాడ పోర్టు డైరెక్టరేట్ సిబ్బంది,ఆఫీసు సిబ్బంది, సుమారు వంద మంది ఎస్‌పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# భారతరత్న అటల్ బిహారీ వాజపాయ్‌కి అంజలి ఘటిస్తూ కావ్యాంజలి కార్యక్రమం




విశాఖపట్నం: విశాఖ బీజేపీ నగర అధ్యక్షులు వి. నాగేంద్ర ఆధ్వర్యంలో నగర బిజెపి కార్యాలయంలో జరిగింది...ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖపట్నం ఎంపీ డా.కంభంపాటి హరిబాబు విచ్చేసారు. విశిష్ట అతిధిగా పివి చలపతిరావు, ఎమ్మెల్యే బిజెపి శాసనసభాపక్షనాయకులు పి.విష్ణుకుమార్ రాజు ఎంఎల్‌సి పివి ఎన్ మాధవ్ హాజరైనారు... ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పలువురు ప్రముఖులు కవితలు చెప్పడం, పాటలు పాడడం ఎంతో సంతోషాన్నిచ్చిందని తెలిపారు.. చిన్నపిల్లలు మొదలు, పెద్దవారివరకు అటల్‌జీ కవితలను వినిపించి స్మరించుకోవడం జరిగింది. పద్మశ్రీ కూటికుప్పల సూర్యారావు, పివి రాధమ్మ, దుర్గాప్రసాద్, కేవి రమణ, సుహాసిని, ప్రభాకర్ పలువురు ప్రముఖులు గేయరచనలు, కవితలు, పాటలు పాడారు..అటల్ బీహారీ వాజపాయ్‌పై చాయాచిత్ర ప్రదర్శన కూడా జరిగింది.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథరాజు, రాష్ట్ర బిజెపి నాయకులు, సుబ్బురామిరెడ్డి, రత్నకుమారి, ఎస్‌విఎస్ ప్రకాష్ రెడ్డి, దీ నరేంద్ర ప్రకాష్, జీసి నాయుడు, గంటా సత్యనారాయణ, నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్ , రవీంద్ర రెడ్డి, కేశవకాంత్ మరియు బీజేపీ నాయకులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఇటువంటి తాటాకు చప్పుళ్ళకు భయపడం

## సిఎం అరెస్టు వారెంటుపై తెలుగు మహిళలు



విశాఖపట్నం: గ్రేటర్ విశాఖ 28వ వార్డు పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి విల్లూరు డాక్టర్ చక్రవర్తి ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన సభలో ఆయన మాట్లాడుతూ బాబ్లీ ప్రాజెక్టు విషయంలో సిఎం చంద్రబాబు నాయుడుపై నాన్ బెయిలు బుల్ అరెస్టు వారెంట్ మంజూరు చేయడం సరికాదు. ఇదంతా భారతీయ జనతాపార్టీ కుట్రలో భాగమేనని ఆయన అన్నారు. 8 ఏళ్ళనాటి బాబ్లీ కేసులో ఏకంగా ఓ రాష్ట్ర ముఖ్యమంత్రికే నాన్‌బెయిలబుల్ వారెంట్ జారీ కావడం రాజకీయంగా సంచలనం సృష్టిస్తుందన్నారు. గోదావరి జలాల పరిరక్షణ పేరుతో 2010 జూలై 17న చంద్రబాబు, బృందం మహారాష్ట్ర ధర్మాబాద్ తాలూకాలోని బాబ్లీ ప్రాజెక్టు సందర్శనకు బయలుదేరింది వారిని మహారాష్ట్రలోనికి ప్రవేశించకుండా రాష్ట్ర సరిహద్దు ప్రాంతమైన ముథోల్ మండలం బిదెల్లి శివార్లల్లో పోలీసులు అడ్డుకున్నారు. దీంతో చంద్రబాబు అక్కడే బైఠాయించి, నిరసనకు దిగడం జరిగిందన్నారు. మహారాష్ట్ర ప్రభుత్వం దీనిపై 10 సెక్షన్లు చార్జిషీటులో పెట్టి 16 మందికి అరెస్టు వారెంట్లు పంపడం జరిగిందన్నారు. ఇదంతా బిజెపి పెద్దల పన్నాగమన్నారు. దీంతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీతో బిజెపి పొత్తు ఉంటుందని తేటతెల్లమయింది. అపరేషన్ గరుడలో భాగంగా సిఎం చంద్రబాబునాయుడుకు ఏమైనా జరిగితే ఆంధ్రప్రదేశ్ ప్రజలు నడిరోడ్డు మీదుకు వచ్చి ఉవ్వెత్తున బిజెపి, వైఎస్ఆర్ పార్టీలమీద నిరసన తెలియజేస్తామని అన్నారు.

## ఘనంగా స్వచ్ఛతే సేవ ప్రచార కార్యక్రమం

అన్నవరం: తూ.గో.జిల్లా అన్నవరం గ్రామపంచాయతీ ఆద్వర్యంలో స్వచ్ఛతే సేవ ర్రాలీ నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో భాగంగా పరిసరాల పరిశుభ్రత తదితర అంశములపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైస్ ప్రెసిడెంట్ బొమ్మిడి.సత్యనారాయణ, పంచాయతీ సెక్రటరీ రామ్ శ్రీనివాస్, జన్మభూమి కమిటీ మెంబర్లు రాజాల.చిట్టిబాబు, టౌన్ టీడీపీ అధ్యక్షుడు వీర్ల.సూరిబాబు,మడ్డు.వీరబాబు మరియు అంగనవాడీ టీచర్లు,వర్కర్లు,ఆరోగ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నేడు గైనకాలజీ క్యాన్సర్‌పై సదస్సు




విశాఖపట్నం: రాష్ట్రములోనే మొట్టమొదటి సారిగా గైనకాలజీ కేన్సర్లపై సదస్సు, రోబోటిక్ లైవ్ సర్జరీ వర్క్ షాప్ హెూటల్ ఫోర్ పాయింట్స్ నందు ఆదివారం నిర్వహిస్తున్నట్లు ఆసుపత్రి మేనేజింగ్ డైరక్టర్ డాక్టర్ వి. మురళీకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సదస్సు నిర్వహించుటకు ముఖ్యకారణం వైద్యవిజ్ఞానంలో వస్తున్న అత్యాధునిక పద్ధతులు, మరీ ముఖ్యముగా కేన్సర్ చికిత్సలో వస్తున్న అత్యాధునిక చికిత్సా పద్ధతులు చాలా వేగంతో అభివృద్ధి చెందుతున్నాయన్నారు. విశాఖపట్టణం, విజయనగరం, శ్రీకాకుళం మరియు తూర్పుగోదావరి జిల్లాలకు చెందిన సుమారు 200 కు పైగా గైనకాలజిస్ట్లకు స్త్రీలలో వచ్చే రకరకాల కేన్సర్లకు అత్యాధునిక చికిత్సా విధానాలను వివరిస్తారు. అంతేకాకుండా రోబోటిక్ సర్జరీ ఉపయోగాలు మరియు రోబోటిక్ సర్జరీని ప్రత్యక్ష ప్రసారము చేస్తూ వివరిస్తారన్నారు. అత్యాధునికమైన రోబోటిక్ టెక్నాలజీ ద్వారా 50 కి పైగా కేన్సర్, యూరాలజీ, గ్యాస్ట్రోఎంట్రోలజి, గైనకాలజి విభాగాలకు చెందిన సంక్లిష్టమైన సర్జరీలు నిర్వహించామన్నారు. ఈ రోబోటిక్ సర్జరీ ద్వారా చికిత్స పొందిన పేషెంట్లు వేగముగా కోలుకొని తొందరగా తమ రోజువారి పనులను చేసుకొనవచ్చు, ఎంత పెద్ద శస్త్ర చికిత్స అయిననూ సూక్ష్మ రంధ్రముల ద్వారా, తక్కువ నొప్పితో మరియు చాలా తక్కువ రక్తస్రావముతో పూర్తి చేయవచ్చు తెలియజేశారు

# జర్నలిస్టుల సంక్షేమమే వైకాపా లక్ష్యం

## మరిన్ని పథకాలు అందిస్తాం

## వైస్.ఎస్. జగన్‌ను కలిసిన వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ బృందం



విశాఖపట్నం : వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే జర్నలిస్టుల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహనరెడ్డి అన్నారు. ఇక్కడ అడవివరం సమీపాన దారపాలెం వద్ద వై.ఎస్. జగన్‌ను వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కార్యవర్గం మర్యాదపూర్వకంగా కలుసుకుంది. ఈ సందర్భంగా ఫోరమ్ అధ్యక్ష, కార్యదర్శులు గంట్ల శ్రీనుబాబు, ఎస్. దుర్గారావులు మాట్లాడుతూ జర్నలిస్టులకు అందుతున్న సంక్షేమ పథకాలను వివరించారు. దీనితో జగన్ స్పందించి తాము అధికారంలోకి వస్తే ప్రస్తుత పథకాలతో పాటు మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తామన్నారు. సమాజంలో జర్నలిస్టుల పాత్ర అత్యంత అభినందనీయమన్నారు. వైజాగ్ జర్నలిస్టుల ఫోరమ్ కోసం తనకు తెలుసునని, భవిష్యత్‌లో మరిన్ని సభ్యుల కోసం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాలను జగన్‌ను ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జగన్‌ను పాలకవర్గం ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేసింది.

పాదయాత్ర ముగిసిన వెంటనే విశాఖలో మీట్ ది ప్రెస్ కార్యక్రమంనకు జగన్‌ను కార్యవర్గం కోరింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ఆర్. నాగరాజు పట్నాయక్, సీనియర్ పాత్రికేయులు గరికపాటి ఉమాకాంత్, జాయింట్ సెక్రటరీ దాడి రవికుమార్, కార్యవర్గసభ్యులు ఎం.ఎస్.ఆర్. ప్రసాద్, దివాకర్, ఇరోతి ఈశ్వరరావు, గిరిబాబు, వరలక్ష్మి తదితరులంతా పాల్గొన్నారు.

# పరిశుభ్రత కోసం అంతర్జాతీయ తీరప్రాంత ప్రక్షాళన దినోత్సవం

## - ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ కరంబీర్‌సింగ్

విశాఖపట్నం :- సముద్రం, తీరప్రాంత పరిశుభ్రత కోసం ప్రతి సంవత్సరం సెప్టెంబరు మూడవ శనివారం అంతర్జాతీయ తీరప్రాంత ప్రక్షాళన దినోత్సవం నిర్వహిస్తున్నట్లు ఈస్టర్న్ నేవల్ కమాండ్ ఫ్లాగ్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ కరంబీర్‌సింగ్ పేర్కొన్నారు. ఆర్.కె.బీచ్‌లో శనివారం ఉదయం పరిశుభ్రత కార్యక్రమాన్ని ప్రారంభించారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్, వి.యం.ఆర్.డి.ఏ వైస్ ఛైర్మన్ బసంత్‌కుమార్, లతోబాటు బీచ్ క్లీనింగ్‌లో కరంబీర్‌సింగ్, నేవల్ అధికారులు, సిబ్బంది, డిఫెన్స్, సివిలియన్స్, కెడెట్ కోర్, కేంద్రీయ విద్యాలయ, ఐ.ఐ.యం విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. గత ఏడు సంవత్సరాలుగా కోస్టల్ క్లీన్ అప్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. చెత్త రహిత తీర ప్రాంతం లక్ష్యంగా బీచ్ క్లీనింగ్ నిర్వహించడం ద్వారా ప్రజలను చైతన్యవంతం చేస్తున్నట్లు వివరించారు. 3500 మంది నేవి అధికారులు, సిబ్బందితో కళింగబీచ్ (భీమిలి) రుషికొండ, తెన్నేటి పార్కు, ఆర్.కె.బీచ్, గోకుల్ పార్కు హార్బర్, యారాడ బీచ్‌లలో బీచ్ క్లీనింగ్ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. జివియంసి, వి.యం.ఆర్.డి.ఏ సహకారం, భాగస్వామ్యంతో నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జివియంసి కమిషనర్ హరినారాయణన్ మాట్లాడుతూ ఇండియన్ నేవీ సంస్థ ఎంతో ప్రతిష్టాత్మక మైనదిగా పేర్కొన్నారు. పరిశుభ్రత పట్ల ప్రజలకు అవగాహన కల్పించడానికి ఇంటర్నేషనల్ కోస్టల్ క్లీన్ అప్ డే కార్యక్రమం దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు. వి.యం.ఆర్.డి.ఏ వైస్-ఛైర్మన్ బసంత్‌కుమార్ మాట్లాడుతూ అందరి భాగస్వామ్యం, సహకారంతో ఇండియన్ నేవీ కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని వెల్లడించారు. భారతదేశంలో పరిశుభ్రమైన అందమైన నగరం విశాఖపట్నంగా పేర్కొన్నారు.

# మారుమూల గ్రామాల్లో డిఎఫ్ఒ పర్యటన



పర్యటిస్తున్న డిఎఫ్ఒ శేఖర్‌బాబు

కొయ్యూరు : మండలంలో మారుమూల గ్రామాల అభివృద్ధి కొరకు నిర్మాణం కానున్న రహదారులను నర్సీపట్నం డిఎఫ్ఒ డాక్టర్ జి.శేఖర్‌బాబు ఆయా రహదారులను ఫారెస్ట్ అనుమతుల కోసం మండలాఏనికి వచ్చారు. బూదరాళ్ల, చాపరాతిపాలెం మీదుగా పెదవలస రహదారి, బూదరాళ్ల కిండంగి రహదారి, చింతవానిపాలెం నుండి బాలరేవుల మీదుగా పిడుగురాయి రహదారులను పర్యవేక్షించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు త్వరలోనే ఈ పనులకు క్లియరెన్స్ వచ్చేలా చూస్తామని ఇంజనీరింగ్ అధికారులు తెలిపారు. చింతవానిపాలెం నుండి పిడుగురాయి వరకు, మంప నుండి గంగవరం వరకు రహదార్లకు ఇప్పటికే అనుమతులు వచ్చాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఇ ఎం.శ్రీనివాస రాజు, ఎఇ వెంకటేశ్వరరావు, ఫారెస్ట్ రేంజర్ షఫీ, ఫారెస్ట్ సెక్షన్ అధికారి కొయ్యూరు చిరంజీవి, మంప సెక్షన్ అటవీ బీట్ అధికారి గంగరాజు పాల్గొన్నారు.

# పోషకాహార లోపాన్ని జయించాలి



ర్యాలీ చేస్తున్న దృశ్యం

రోలుగుంట : పోషకాహార లోపాన్ని జయించాలని అంగన్వాడీ కార్యకర్తలు రోలుగుంట మండలం వడ్డిప పాఠశాల పిల్లలతో కలిపి ర్యాలీ నిర్వహించారు.

పాఠశాలలకు ప్రతి ఒక్కరూ రోజూ తినాలని పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని అవగాహన కల్పించారు. అంగన్వాడీ కార్యకర్తలు మణి, రాజన్నపేట రమణమ్మ, కుమారి, వడ్డిప గ్రామ నాయకులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

( మొదటి పేజీ తరువాయి )

## చంద్రబాబు చేసిన అభివృద్ధి గుండుసున్నా

పనులు అప్పగిస్తున్నారని ఆరోపించారు. నాలుగున్నరేళ్లలో చంద్రబాబు రాష్ట్రానికి చేసిన అభివృద్ధి గుండుసున్నా అని ఎద్దేవా చేశారు.

రాజధాని నిర్మాణానికి ఇప్పటివరకూ ఒక్క ఇటుక కూడా పడలేదని ఆరోపించారు. తన ప్రజాసంకల్ప యాత్రకు సంఘీభావం తెలపడానికి వచ్చిన ప్రతి ఒక్కరికీ వైఎస్ జగన్ కృతజ్ఞతలు తెలిపారు.









# సంకల్పబలానికి స్వాగతం పలుకుదాం: వైయస్సార్ రాష్ట్ర నేత బొత్స



విజయనగరం: వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అద్యక్షులు వై.యస్.జగన్‌మోహన్‌రెడ్డి నిర్వహిస్తున్న ప్రజాసంకల్ప యాత్ర విజయవంతం చేయాలని వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ పార్టీశ్రేణులను కోరారు. శనివారం చీపురుపల్లి పార్టీకార్యాలయ ఆవరణలో జరిగిన చీపురుపల్లి నియోజకవర్గం స్థాయి పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు.ప్రజాసంకల్పయాత్ర రాష్ట్రంలో 11 జిల్లాలు పూర్తిచేసుకొని 12వ జిల్లా విజయనగరం జిల్లాలో ప్రవేశించనుందని మనజిల్లాలోనే పాదయాత్ర 3వేలు కి॥మీ॥ పూర్తి చేసుకుంటుందని ఆయన తెలిపారు. జగన్‌మోహన్‌రెడ్డి ప్రజాసంకల్పయాత్ర చీపురుపల్లి నియోజకవర్గంమీదుగా వెళ్లనుంది కావున నియోజకవర్గ సరిహద్దులో జగన్‌మోహన్‌రెడ్డిగారికి ఘనస్వాగతం పలకాలని అందుకు భారీగా జనసమీకరణ చేయాలని బొత్స సత్యనారాయణ పార్టీనాయకులకు సూచించారు. జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలన్న దీక్షతో నాయకులంతా సమన్వయంతో పనిచేస్తే విజయం వరిస్తుందన్నారు. వైసిపి జిల్లా రాజకీయవ్యవహారాల సమన్వయకర్త మజ్జి శ్రీనివాసరావు(చినశ్రీను) మాట్లాడుతూ అధికార పార్టీ ప్రజావ్యతిరేక పాలనతో అంతులేని అవినీతిలో కూరుకుపోయినందున ప్రజాసంక్షేమమే ద్యేయంగా ముందుకు వెళ్తున్న వైసిపి అధినేత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసి దివంగత డా॥ వై.యస్.పాలన తీసుకువద్దామన్నారు.విజయనగరం పార్టీ పార్లమెంటరీ నియోజకవర్గం అద్యక్షులు బెల్లాన చంద్రశేఖర్‌మాట్లాడుతూ రాష్ట్ర సీనియరు నాయకులు బొత్స సత్యనారాయణ నాయకత్వంలో చీపురుపల్లితో ఈ సమావేశంలో ఎచ్చెర్ల నియోజకవర్గం సమన్వయకర్త గొర్లె కిరణ్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ కెవి సూర్యానారాయణరాజు, ఆర్ఇసిఎస్ మాజీ చైర్మెన్ పొన్నాడ వెంకటరమణ, మాజీ ఏఎంసి చైర్మెన్ విశ్వేశ్వరరావు, మాజీ ఎంపిపిలు కొట్ల మోతీలాల్‌నాయుడు, కృష్ణంనాయుడు, తాడ్డి వేణు, తాడ్డి క్రిష్ణారావు, శీర అప్పలనాయుడు, వరదా ఈశ్వరరావు, బమ్మిడి అప్పలనాయుడు, పార్టీ నాయకులు ఇప్పిలి అనంత, వలిరెడ్డి శ్రీనివాసులునాయుడు, బెల్లాన బంగారునాయుడు, మాజీ జడ్పీటీసిలు కొట్ల విశ్వేశ్వరరావు, ముల్లు రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం



భీమునిపట్నం : భీమిలి డివిజన్ తెలుగుదేశం పార్టీ సర్వసభ్య సమావేశం డివిజన్ అద్యక్షులు గంటా. నూకరాజు, జనరల్ సెక్రెటరీ గొలగాని నరేంద్ర ఆద్వర్యంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా గంటా నూకరాజు మాట్లాడుతూ డెంగ్యూ మరియు మలేరియా విజృంభించడం వలన ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సానిటరీ డిపార్టుమెంట్ ఎప్పటికప్పుడు పారిశుధ్యం మెరుగు పరచాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, అందులో భాగంగా యువనేస్తం పేరుతో నిరుద్యో గులకు నెలకు వెయ్యి రూపాయలు 35 సంవత్సరం ల వయసు వరకు చెల్లిస్తారని. బాబ్లీ ప్రాజెక్టు మహారాష్ట్ర ప్రభుత్వం నిర్మ్చడం అప్పటి ఉమ్మడి ఆంధ్రాలో భాగమైన ఉత్తర తెలంగాణాకు దీనివలన నష్టం జరుగుతుందని అంచనా వేసి అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు ప్రాజెక్టు పరిశీలనకు వెళితే ఇప్పుడు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేయడం వెనుక ప్రధాని నరేంద్రమోడీ హస్తం ఉందని, ఇలాంటి పనికిమాలిన ఆలోచనలు మానుకోవాలని, ఇలాంటి వాటికి తెలుగువారు బయపడరని ఆయన హెచ్చరించారు.అలాగే భీమిలి బీచ్ లో ఉన్న పర్యాటకులను ఆకర్షించిన సాగరకన్యలు, పాండవులు భకాసురుడు, అష్ట లక్మి విగ్రహాలు ఎంతో అందంగా ఉండేవని ఇవన్నీ హుదూద్ తుఫానులో కనుమరుగయ్యాని మరల వీటిని ఏర్పాటు చేయాలని, అలాగే భీమిలి డివిజన్ లో ఉన్న 16, 20 మరియు 23వ వార్డులో అసంపూర్తిగా ఉన్న సామాజిక భవనాలను పూర్తి చేయాలని తీర్మానించారు.

ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కాసరపు నాగరాజు, పెంటపల్లి యోగీశ్వరావు, చురకల రమణ, మారోజు సంజీవ్ కుమార్, కనకల అప్పలనాయుడు, గిడుతూరి శ్రీనివాసరావు, సంకురుబోతు జోగారావు, ఊళ్ళ దుర్గారావు, అప్పికొండ అప్పలనాయుడు, కొక్కిరి అప్పన్న గూడుపు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి కల్పనకు అధిక ప్రాధాన్యం

## - మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు

## - ఇగ్నైట్ స్కిల్లింగ్ సెంటర్ ఆధ్వర్యంలో జాబ్ రిక్రూట్‌మెంట్ మేళా



విశాఖపట్నం: యువతకు ఉపాధి కల్పనకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు అన్నారు. ఎంవీపీ కాలనీలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో ఇగ్నైట్ స్కిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేసిన జాబ్ రిక్రూట్‌మెంట్ మేళా ముగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతర ఉద్యోగాలకు ఎంపికైన వారిని నియామక పత్రాలను ఆయన అందజేశారు. యువతలో నైపుణ్యతను పెంపొందించి, ఉపాధి కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. భవిష్యత్తులో మరిన్ని జాబ్ మేళాలు నిర్వహించాలని సంస్థ ప్రతినిధులకు సూచించారు. ఇగ్నైట్ స్కిల్స్ ఇనిస్టిట్యూట్ సిఇఓ వంశీకృష్ణ మాట్లాడుతూ విశాఖ కేంద్రంగా తమ సంస్థ యువతలో ఉపాధి నైపుణ్యాలను పెంపొందించడం, ఉపాధి కల్పించడం లక్ష్యంగా పనిచేస్తోందన్నారు. నేడు నిర్వహించిన జాబ్ రిక్రూట్‌మెంట్ డ్రైవ్‌లో 45మందికి ఉపాధి కల్పించడం జరిగిందన్నారు. గామీణ ప్రాంత విద్యార్థులు, ప్రభుత్వ కళాశాలల విద్యార్థుల్లో ఉపాధి కల్పనకు అవసరమైన నైపుణ్యాలను పెంపొందించడానికి ఉచిత శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

# ఘనంగా గీతం 'వర్సిటి 9వ స్నాతకోత్సవం

## గౌరవ డాక్టరేట్‌లు స్వీకరించిన ప్రొఫెసర్ బలరామ్ భార్గవ, పేరి రవికుమార్





సాగర్‌నగర్ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం 9వ స్నాతకోత్సవం శనివారం నగర ప్రముఖులు, వివిధ పరిశోధనా సంస్థల నుంచి హాజరైన శాస్త్రవేత్తల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. స్నాతకోత్సవానికి కేంద్ర ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ఆరోగ్య పరిశోధనా విభాగం కార్యదర్శి, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చి డైరక్టర్ జనరల్ ప్రొఫెసర్ బలరామ్ భార్గవ ముఖ్య అతిధిగా హాజరై స్నాతకోత్తర ప్రసంగం చేశారు. దేశంలో శాస్త్ర సాంకేతిక రంగ ప్రగతికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూనే దేశ వైద్య రంగంలో జరుగుతున్న పరిశోధనలు తెలియజేశారు. స్టార్టప్‌ల ద్వారా మేక్ ఇన్ ఇండియా సాధనలో పాలు పంచుకోవాలని పిలుపునిచ్చారు. ముఖ్యఅతిధి ప్రొఫెసర్ బలరామ్ భార్గవ గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు గీతం విశ్వవిద్యాలయం గౌరవ డాక్టరేట్ (డాక్టర్ ఆఫ్ సైన్స్) ను అందజేశారు. స్నాతకోత్సవంలో భాగంగా తెలుగు సాహితీ వికాసానికి కృషి చేస్తున్న పేరి రవికుమార్‌కు డాక్టర్ ఆఫ్ లెటర్స్ (డిలిట్) ను గీతం ఛాన్సలర్ అందజేశారు.

గాంధీ మహాత్ముని ఆశయాలకు అనుగుణంగా విశ్వవిద్యాలయం పలు కోర్సులకు రూపకల్పన చేస్తోందని గీతం ఛాన్సలర్ ప్రొఫెసర్ కోనేరు రామకృష్ణారావు పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎమ్.ఎస్.ప్రసాదరావు విశ్వవిద్యాలయం వార్షిక నివేదికను సమర్పించారు. ఈ ఏడాది నాక్ 'ఎ+' గ్రేడుతో పాటు యుజిసి గ్రేడెడ్ అటానిమిని పొందామని, పలు అంతర్జాతీయ సంస్థలతో, విశ్వవిద్యాలయాలతో భాగస్వామ్య ఒప్పందాలను కుదుర్చుకున్నామని వైస్-ఛాన్సలర్ వెల్లడించారు.

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం నుంచి 2018 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్, ఫార్మశీ, ఆర్కిటెక్చర్, లా, ఇంటర్నేషనల్ బిజినెస్, ఎంబిఎ, బిబిఎమ్, బికామ్ వంటి కోర్సులు పూర్తి చేసిన 2000 మంది పట్టభద్రులకు, స్నాతకోత్తర డిగ్రీలను, బంగారు పతకాలను ఛాన్సలర్ అందజేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ వై.వి.వి.సత్యానారాయణమూర్తి, మైక్రోబయోలజీ ప్రొఫెసర్ ఆర్.జ్ఞానప్రసూన్న, గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ ప్రొఫెసర్ ఎస్.ఎస్.ప్రసాద్ రావు అత్యుత్తమ పరిశోధకులుగా అవార్డు అందుకున్నారు.

ఈ ఏడాది గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో నుంచి వివిధ విభాగాలలో పరిశోధనలు పూర్తి చేసిన 28 మంది రీసెర్చి స్కాలర్లు పిహెచ్‌డి అందుకున్నారు. అత్యుత్తమ సిద్ధాంత వ్యాసం సమర్పించినందకు గాను సైన్స్ పరిశోధక విద్యార్థిని యుషాగంపాల, అవార్డు అందుకున్నారు. అత్యుత్తమ ప్రతిభ కనబరిచి మొదటి ర్యాంకులో నిలిచిన 26 మంది విద్యార్థులకు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి పేరిట బంగారు పతకాలను అందజేశారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో మాజీ రాష్ట్రపతి స్వర్గీయ డాక్టర్ ఎపిజె అబ్దుల్‌కలామ్ పేరిట అత్యుత్తమ విద్యార్థికి అందించే బంగారు పతకాన్ని ప్రతిమల వేణుగోపాల్‌కు అందజేశారు. కార్యక్రమంలో గీతం అధ్యక్షులు డాక్టర్ ఎమ్‌వివిఎస్ మూర్తి, ఉపాధ్యక్షులు ప్రొఫెసర్ ఎమ్.గంగాధరరావు,ప్రొ వైస్-ఛాన్సలర్‌లు ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, ప్రొఫెసర్ శివపుల్లయ్య, ప్రొఫెసర్ కె.శివప్రసాద్, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ ఎమ్.పోతరాజు, విశ్వవిద్యాలయం అకడమిక్ డీన్‌లు, డైరక్టర్లు పాల్గొన్నారు. గీతం విశ్వవిద్యాలయం స్నాతకోత్సవ సందర్భంగా పట్టభద్రులకు ఒరిజినల్ డిగ్రీలతో పాటు మహాత్మా గాంధి ఆత్మకథ పుస్తకాన్ని, పూర్వ విద్యార్థులుగా భవిష్యత్తులో గీతం విశ్వవిద్యాలయం సందర్శించేందుకు అలూమినీ కార్డులను అందజేయడం విశేషం.









### ప్రధాని పిలుపు మేరకు

## స్వచ్ఛతా హి సేవ పాటించాలి




విశాఖ సిటీః భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు సెప్టెంబర్ 15వ తేదీ నుండి అక్టోబర్ 2 వ తేదీ వరకు దేశమంతా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం చేయాలనీ పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా విశాఖ బీజేపీ నగర అధ్యక్షుడు వీ నాగేంద్ర ఆధ్వర్యంలో లాసన్స్ బే కాలనీ పార్క్ మరియు బీచ్‌లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా విశాఖపట్నం ఎంపీ డా.కంభంపాటి హరిబాబు విచ్చేసారు.

విశిష్ట అతిధిగా ఎమ్మెల్సీ మాధవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరిబాబు మాట్లాడుతూ పార్టీలకతీతంగా స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో పాల్గొని శుభ్రత పాటించాలని కోరారు. విశాఖలో అన్ని వాడల్లోనూ, గ్రామాల్లోను, వార్డుల్లోనూ, స్వచ్ఛత హి సేవ కార్యక్రమం చేయాలనీ పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి కాశీవిశ్వనాథరాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ప్రకాష్ రెడ్డి, దీ నరేంద్ర ప్రకాష్, గంటా సత్యనారాయణ, నగర ప్రధాన కార్యదర్శి అప్పలకొండ యాదవ్, రవీంద్ర రెడ్డి, కేశవకాంత్ మరియు బీజేపీ నాయకులు మరియు ఇతర కార్యకర్తలు పాల్గొన్నారు.

### మలయప్పస్వామికి ఘనంగా

## సింహవాహన సేవ



తిరుమల : బ్రహ్మాండ నాయకుని బ్రహ్మోత్సవాలు తిరుమలలో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. బ్రహ్మోత్సవాల మూడో రోజు ఉదయం స్వామివారు సింహ వాహనంపై విహరించారు. దుష్టజన శిక్షణకు, శిష్టజన రక్షణకు సంకేతం సింహ వాహనం. జగన్నాయకుడి అవతారాల్లో నాలుగోది నృసింహ అవతారం. సింహ బలమంత భక్తిభావం కలిగి ఉన్నవారికి స్వామి అనుగ్రహం లభిస్తుందని నమ్ముతారు.

శౌర్య ప్రతాపాలకు ప్రతీకగా నిలిచే సింహాన్ని తన వాహనంగా మలచుకుని తిరువీధులలో స్వామివారు విహరించారు. యోగ నృసింహునిగా సింహ వాహనంపై దర్శనమిచ్చిన స్వామివారిని చూసి భక్తులు పులకించిపోయారు. బ్రహ్మోత్సవాల్లో భాగంగా స్వామివారు ఈరోజు రాత్రి ముత్యపు పందిరి వాహనంలో విహరించనున్నారు.

## డిసెంబర్‌లో విశాఖ ఉత్సవ్!




విశాఖపట్నం : ఏటా విశాఖపట్నంలో ఘనంగా నిర్వహించే విశాఖ ఉత్సవ్ వేడుకల తేదీ ఖరారైంది. నగరంలోని ఆర్కే బీచ్‌లో మూడు రోజుల పాటు సాగే ఈ వేడుకల్లో ఆంధ్రప్రదేశ్ సంస్కృతి, సాంప్రదాయాలు ప్రతిబింబించే హస్తకళలు, వివిధ కళాఖండాలే కాకుండా సంగీత, నృత్య కార్యక్రమాలకూ విశాఖ ఉత్సవ్ వేదిక కానుంది. మీరూ ఈ వేడుకల్లో పాల్గోవాలంటే.. మరికొద్ది నెలలు వేచి చూడాల్సిందే. ఈ ఏడాది డిసెంబరు 28, 29, 30 తేదీల్లో ఈ వేడుకలను నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో పిల్లల కోసం అమ్యూజ్మెంట్ జోన్ కూడా ఏర్పాటు చేయనున్నారు. ఫుడ్‌కోర్టులతోపాటు బీచ్ సకార్, త్రో బాల్ క్రీడలు కూడా నిర్వహిస్తారు. జానపద నృత్యాలు, ట్రైబల్ జోన్, అడ్వేంచర్లు, ఫ్లవర్ షో, కార్నివాల్ పెరేడ్ తదితర కార్యక్రమాలు నిర్వహిస్తారు.

LOANS / లోన్స్
HAPPY HOMES
We arrange Business Loans
Mortgage Loans
Home Loans Personal Loans
and Pvt. Loans... Etc.,
94902 33750




## విద్యకు ఎంతో ప్రాధాన్యతనిచ్చారు

### మంత్రి గంటా శ్రీనివాసరావు

అనంతపురం: రాష్ట్రం లోటు బడ్జెట్‌లో ఉన్నప్పటికీ విద్యాశాఖకు సీఎం చంద్రబాబు అధిక నిధులు కేటాయించారని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు తెలిపారు. విలువలతో కూడిన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. విద్యలో 17వ స్థానం నుంచి 3వ స్థానానికి తెచ్చిన ఘనత చంద్రబాబుదేనన్నారు. రూ.7.25 కోట్లతో ఆడపిల్లలకు శానిటరీ నాప్‌కీన్స్ ఇస్తున్నామని గంటా తెలిపారు. స్వచ్ఛత పక్వాడా ముగింపు కార్యక్రమాన్ని జేఎన్టీయూలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రులు గంటా శ్రీనివాసరావు, పరిటాల సునీత, కాల్వ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన గంటా.. స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని సామాజిక కార్యక్రమంగా ముందుకు తీసుకెళ్లారని అధికారులను ప్రశంసించారు. అనంతరం మంత్రి కాల్వ మాట్లాడుతూ... పాఠశాలల్లో పరిశుభ్రతకు స్వచ్ఛత పక్వాడా కార్యక్రమం బాగా దోహదం చేసిందన్నారు. అనంతపురంలో ఉపాధ్యాయులు స్ఫూర్తిదాయకంగా నిలిచి విద్యార్థులను ముందుకు నడిపిస్తున్నారని పేర్కొన్నారు. స్వచ్ఛత పక్వాడా కార్యక్రమాన్ని ఉపాధ్యాయులంతా కలిసి విజయవంతంగా నిర్వహించారని మరో మంత్రి పరిటా సునీత అభినందించారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు అభివృద్ధి చెందుతున్నాయని సంతృప్తి వ్యక్తం చేశారు. కస్తూర్బా పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పిస్తున్నామని తెలిపారు.

## ఓట్లు అడిగితే హామీ పత్రం తీసుకోవాలి

### మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ సూచన



హైదరాబాద్: పల్లెలను అభివృద్ధి చేసే లక్ష్యంతోనే ఉద్యోగానికి రాజీనామా చేశానని మాజీ ఐపీఎస్ అధికారి లక్ష్మీనారాయణ స్పష్టం చేశారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలోని కేఎల్ విశ్వవిద్యాలయంలో యువతా మేలుకో పుస్తకాన్ని ఆవిష్కరించారు. రాష్ట్రంలోని గ్రామాల అభివృద్ధి కోసం పీపుల్స్ మేనిఫెస్టో తయారు చేసినట్టు చెప్పారు. ఓట్ల కోసం వచ్చే నాయకులకు ఆ మేనిఫెస్టో చూపించి.. వాటిని నెరవేరుస్తామని హామీ తీసుకోవాలని సూచించారు. అవసరమైతే రూ.100ల దస్తావేజులపై సంతకాలు పెట్టించాలని తెలిపారు.

అభ్యర్థి గెలిచాక గట్టిగా నిలదీసేందుకు ఆ నోటు ఉపయోగపడుతుందని చెప్పారు. రూ.40 కోట్లు ఉంటే ఎమ్మెల్యే, రూ.100 కోట్లు ఉంటే ఎంపీ కావొచ్చనే చర్చ జరుగుతోంది. ఈ పరిస్థితుల్లో యువత మేలుకోవాలని పిలుపునిచ్చారు. ఈ పరిస్థితిని మార్చేందుకు పోరాడాలని.. పోరాటానికి సిద్ధపడకపోవడం, కేవలం ప్రేక్షకపాత్ర పోషించడం బాధాకరమన్నారు. దేశం కోసం ఏదైనా చేయాలనుకుంటే యువత పోరాడాలని సూచించారు. పోరాటాలతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు. ఎంతో కాలంగా భారతదేశం అభివృద్ధి చెందిన దేశం అని పుస్తకాల్లో చదువుకుంటున్నాం.. యువత ముందుకొస్తే ఏదో ఒకరోజు భారత్ నిజమైన అభివృద్ధి చెందిన దేశంగా మనమంతా చూస్తామని అన్నారు.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of VIJAYABHANU PUBLICATIONS PVT. LTD., Published and Printed at VIJAYABHANU PRESS, D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ☆ Phone : 2564353, Fax : 0891-2569004 ☆ e-mail: vijayabhanudaily@gmail.com

రోజుకి రూ. 25/- మాత్రమే Size 1x3 విజయభాను క్లాసిఫైడ్స్ Minimum 7 days
సంప్రదించవలసిన ఫోన్ నెంబర్: 2564353, 2569004

# 18-19 సం॥లు, 20-29సం.ల యువతే లక్ష్యంగా ఓటర్ల నమోదు ప్రక్రియ చేపట్టాలి

## జిల్లా ఎన్నికల నోడల్ అధికారి జి.సృజన

విశాఖపట్నం: 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటు నమోదు చేయాల్సిన బాధ్యత నియోజకవర్గ ఇఆర్ఓలు, నోడల్ అధికార్లదేనని జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు జిల్లా ఎన్నికల నోడల్ అధికారి జి.సృజన తెలిపారు. శనివారం స్థానిక కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు మరియు స్వీప్ నోడల్ అధికారులకు ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ అన్ని నియోజకవర్గపరిధిలో అర్హులైన ఓటర్లను తప్పనిసరిగా నమోదు చేయించాలన్నారు. ఓటర్లు ఎటువంటి వత్తిడులకు, ప్రలోభాలకు లొంగకుండా వారి ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చైతన్యపరచాలన్నారు. వచ్చే ఆరునెలల్లో సార్వత్రిక ఎన్నికలు రానున్న నేపథ్యంలో ఇఆర్ఓలు ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని వేగవంతం చేయాలన్నారు. అన్ని కళాశాల ప్రిన్సిపాళ్లతో సమావేశాన్ని ఏర్పాటు చేసి 18 సంవత్సరాలు నిండిన యువతను ఓటరు నమోదు ప్రక్రియను చేపట్టాలన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థలు, కన్జూమర్ సొసైటీ అర్గనైజేషన్లు, మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించడం, సినిమా థియేటర్లలలో, కేబుల్ ఛానళ్లలలో స్లైడ్‌లను వేయాలన్నారు. గ్రామాలు, పట్టణాలలో సాధికార మిత్రలు, మండల సమాఖ్యలు బిఎల్ఓలతో కలిసి ఇంటింటికి వెళ్లి ఇంకా ఓటు నమోదు చేసుకొనని వారిని గుర్తించి వారందరని ఓటు నమోదు చేసుకునే విధంగా దరఖాస్తులను నింపాలన్నారు. ఈ సమావేశంలో జెసి-2 డా.సిరి, జిల్లా రెవెన్యూ అధికారి చంద్రశేఖర్‌రెడ్డి, దినేష్‌కుమార్, స్వీప్ నోడల్ అధికారులు, ఇఆర్ఓలు, కలెక్టర్ కార్యాలయ ఎలక్షన్ సూపరింటెండెంట్ మూర్తి, ఎలక్షన్ డిటిలు తదితరులు పాల్గొన్నారు.



### కొత్త వెంకోజిపాలెంలో

# ఎమ్‌పిఎమ్ ట్రస్టు వైద్య శిబిరం



విశాఖపట్నం : రాష్ట్ర శాసన మండలి సభ్యుడు డాక్టర్ ఎమ్.వి.వి.ఎస్. మూర్తి ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న ఎమ్.పి.ఎమ్. ట్రస్టు ఇటీవల ఎన్‌టిఆర్ సేవా సమితి ట్రస్టుతో కలసి శనివారం 8వ వార్డు కొత్త వెంకోజిపాలెంలో ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ ఉచిత వైద్య శిబిరాల ద్వారా ప్రజలు తమ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకునే వీలు కలుగుతుందని, సకాలంలో వైద్యం పొందడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు కార్పొరేట్ వైద్యాన్ని ఉచితంగా అందించడమే లక్ష్యంగా డాక్టర్.ఎం.వి.వి.ఎస్.మూర్తి ఉచిత వైద్య శిబిరాల నిర్వహణపై దృష్టి నిలిపిందన్నారు. కలుషిత వాతావరణం కారణంగా కంటి సమస్యలతో పాటు వివిధ రకాల రోగాలతో సతమతమవుతున్న స్థానికులు ఈ వైద్య సేవలు పొందాలన్నారు.ఈ శిభిరంలో మూత్రపిండాల సమస్యలు, స్త్రీలసమస్యలు, క్షయ, మోకాళ్ళలో ఆరుగుదల, గుండె జబ్బులకు, పరీక్షలు జరిపారు. కొత్త వెంకోజి పాలెంలో నిర్వహించిన ఈ ఉచిత వైద్య శిభిరం ద్వారా స్థానికలలో ఆధికశాతం మంది కంటి సమస్యలు, వినికిడి సమస్యలతో బాధ పడుతున్నాట్లు వైద్యలు గుర్తించారు.

గీతం దంత వైద్య కళాశాల ఆసుపత్రి, జిమ్‌సర్ ఆసుపత్రి వైద్య నిపుణులు, పెద్ద ఎత్తున సిబ్బంది వైద్య శిబిరాలలో పాల్గొన్నారు. కాగా శనివారం 250 మందికి దంత పరీక్షలు, 230 మందికి కంటి వైద్య పరీక్షలు, 200 మంరికి స్త్రీ సంబంధిత పరీక్షలు, 220 మందికి సాధారణ పరీక్షలు నిర్వహించినట్లు ట్రస్ట్ నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా రోగులకు ఉచితంగా మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగు దేశం నాయుకులు కాల్ల శంకరావు, కాల్ల పోలునాయుడు, కాల్ల వరహలు, కాల్ల ఆనంద ట్రస్ట్ నిర్వాహకులు ఆళ్ళ శ్రీనివాసు, పి.వి.రామారెడ్డి, శంకరావు, తదితరులు పాల్గొన్నారు.

# చోడవరం ప్రెస్‌క్లబ్‌కు స్థలాలు కేటాయిస్తా



చోడవరం : చోడవరం వర్కింగ్ జర్నలిస్టుల (ప్రెస్ క్లబ్)విలేఖర్లు ఎమ్మార్వో బి.రవి కుమార్ కు ఇళ్ళస్థలాలు కేటాయించాలని మెమోరాండమ్ అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మార్వో బి.రవి కుమార్ మాట్లాడుతూ విలేఖర్ల అందరికి ఇళ్ళ స్థలాలుకు ఎమ్మేల్యే తో సంప్రదించి స్థలాలు కేటాయి స్తామని హామీ ఇచ్చారు. ప్రెస్ క్లబ్ సభ్యులు అధ్యక్షులు యడ్ల రామ కృష్ణ, కార్యదర్శి కోన సోమేశ్వర రావు, ఉపాధ్యక్షులు బండారు అప్పల నాయుడు, లెక్కల పైడం నాయుడు, వంటాకు రామానాయుడు,బి.వి రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# కొండవాలు రక్షణ గోడ నిర్మాణ పనులకు శంకుస్థాపన



కంచరపాలెం : జీవీఎంసీ 37 వ వార్డు పలనాటి కోలని శ్రీనివాస నగర్ వద్ద 15 లక్షల వ్యయంతో 28 మిటర్ల మేర నిర్మించ నున్న కొండ వాలు రక్షణ గోడ నిర్మాణ పనులకుఉత్తర నియోజక వర్గం ఎమ్మెల్యే విష్ణు కుమార్ రాజు శనివారం ఉదయం శంకుస్థాపన చేశారు. ఈమేరకు గతంలో గతంతో నిర్మించిన రక్షణ గోడ శిథిలావస్థకు చేరడంతో నూతనంగా కొండ వాలు రక్షణ గోడ నిర్మాణ పనులకు చేపట్టినట్లు వివరించారు. పనులు త్వరితగతిన పూర్తి చేయా లని గుత్తేదారునికి సూచించారు. కార్యక్రమంలో జీవీఎంసీ ఈ .ఈ నర్సింహరావు , ఎ .ఈ వెంకట లక్ష్మి, బిజెపి వార్డు అద్యక్షుడు గునుపూడి అరుణ్‌బాబు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొన్నారు.

### భీమిలి క్రాస్ రోడ్డు వద్ద

# ఘోర రోడ్డు ప్రమాదం



భీమునిపట్నం : భీమిలి క్రాస్ రోడ్ వద్ద శనివారం ఘోర రోడ్ ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా మరో ముగ్గురు కి తీవ్ర గాయాలు అయ్యాయి పి.ఎం.పాలెం నుండి భీమిలి క్రాస్ రోడ్ వైపు కారులో వెళ్తుండగా విజయనగరం నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న ఆర్.టి.సి నాన్ స్టాప్ బస్సు డి కొనడం తో కారులో ప్రయాణిస్తున్న బి.శ్యామలా దేవి (60), డి.గాయత్రి (3) అక్కడిక్కడే మృతిచెందారు. కారులో ప్రయానిస్తున్న రామారావు(72), కె.శివాజీ వర్మ ,కె.రామాదేవిలకు తీవ్ర గాయాలయ్యాయి.వీరిని మదురవాడ గాయత్రీ హాస్పటల్ కి చికిత్స నిమిత్తం చేర్చారు.వీరంతా పి.ఎం.పాలెం కు చెందిన వారుగా పోలీసులు గుర్తించారు. ఆనంద పురం సి.ఐ గోవిందరావు,ట్రాఫిక్ ఎస్.ఐ.సాయిరాంకేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దేశాభివృద్ధి యువతతోనే సాధ్యం

## రోడ్లు భవనాల శాఖ మంత్రి అయ్యన్న పాత్రుడు



క్రీడాకారులకు ప్రోత్సహక బహుమతులను అందజేస్తున్న మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం : సమాజాన్ని మార్చే శక్తి యువతకు ఉందని వారి ద్వారానే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి చింత కాయల అయ్యన్నపాత్రుడు పేర్కొన్నారు. శనివారం నర్సీపట్నం సిటీ క్లబ్లో జరిగిన డివిజన్ స్థాయి యువజనోత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ ప్రాంతంలోని యువతీయువకులలో అద్భుతమైన మేధస్సు శక్తిసామర్థ్యాలు, నైపుణ్యం ఉన్నాయన్నారు. ఒక్కొక్కరిలో ఒక్కో విధమైన నైపుణ్యం ఉంటుందని దానిని గుర్తించి శిక్షణ ఇస్తే జాతీయ అంతర్జాతీయ స్థాయికి వెళతారన్నారు. ఇటీవల జరిగిన ప్రపంచ స్థాయి బాక్సింగ్ పోటీల్లో నర్సీపట్నం బాలికలు స్వర్ణ పతకాలను గెలుపొందడం ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. నెహ్రూ యువ కేంద్రం వారు ఈ విధమైన కార్యక్రమాలను చేపట్టడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం ప్రతి పాఠశాలలోనూ కూచిపూడి ఉపాధ్యాయులను నియమించారని, కూచిపూడి నాట్యాన్ని నేర్చుకుంటే కళతో పాటు ఆరోగ్యం, దేహ సౌందర్యం పెంపొందుతాయన్నారు. అభివృద్ధికి విద్య మూలమని, ఎట్టి పరిస్థితు ల్లోనూ చదువును నిర్లక్ష్యం చేయవద్దని చెప్పారు. ప్రపంచంలో యువజనాభా ఎక్కువగా గల దేశం మనదేనని, భవిష్యత్ అంతా మన యువతదేనని, ఈ అవకాశాన్ని యువత అందిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు. రాజకీయాలలో మార్పు తీసుకురావడంలో యువత తమ వంతు కృషి చేయాలని, భవిష్యత్తులో 'మా ఊర్లో ఓట్లు అమ్మ పడవు' అనే స్లోగన్ ఉన్న బోర్డు తో కూడిన గ్రామాలు రావాలని మంత్రి ఆకాంక్షించారు.

తరువాత యువతి యువకులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు, నాట్యాలు మొదలైన అంశాలలో తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సుకల రమణమ్మ, యువజన సర్వీసుల అధికారిణి చందన, తహశీల్దార్ వివి. రమణ, ఎంపిడిఒ జయ మాధవి, మున్సిపల్ కమిషనర్ సురేంద్ర, సూపరింటెండెంట్ కె విఎస్ఎన్‌మూర్తి తదితరులు పాల్గొన్నారు.

### బ్యాంక్ ఆఫ్ బరోడాలో

# హిందీ దినోత్సవ సంబరాలు



విశాఖపట్నం : బ్యాంక్ ఆఫ్ బరోడా ప్రాంతీయ కార్యాలయం విశాఖపట్నం నందు హిందీ దినోత్సవ వేడుకలను విశాఖపట్నం రీజనల్ హెడ్ ఎం.వి.శేషగిరిరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హిందీ వాడుకలో తమ బ్యాంక్ ముందంజలో ఉన్నదనీ, అలాగే టోలిక్ బ్యాంక్స్ పరిధిలో అత్యుత్తమ ప్రదర్శనతో తమ డిపార్టుమెంట్ వారు మొదటి బహుమతి సాధించారని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాల హిందీ విభాగాధిపతి దీప గుప్తా హాజరై బ్యాంక్ నందు హిందీ భాషను ప్రోత్సహిస్తున్న సిబ్బందిని, అధికారులను అభినందించారు. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సూచన మేరకు హిందీ వాడుకను విరివిగా ప్రోత్సహిస్తున్న విశాఖపట్నం రీజియన్ పరిధిలోని సిబ్బందిని మరియు అధికారులను ఎం.వి.శేషగిరిరావు, ముఖ్య అతిధి గుప్తా అవార్డులతో సన్మానించారు. ఈ సందర్భంగా దేశ హోమ్ మినిస్టర్ రాజ్‌నాథ్ సింగ్, బ్యాంక్ సిఎండి పి.ఎస్.జయ కుమార్‌ల సందేశాన్ని బ్యాంక్ ఓయల్ మేనేజర్ జి.విజయకుమార్ చదివి వినిపించారు.

### ప్రభుత్వ హస్పటల్లో

# స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ



భీమునిపట్నం : స్థానిక ప్రభుత్వ హస్పటల్లో స్వచ్ఛభారత్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రధాన వైద్యులు దిద్దే సిదార్థ కుమార్ హాస్పిటల్ వైద్యులు సిబ్బంది లతో ప్రతిజ్ఞ చేయిం చారు. ఈ స్వచ్ఛ భారత్ కార్యక్రమం ఈ నెల పదిహేను నుంచి వచ్చేనెల రెండు వరకూ జరుగుతుందని స్వచ్ఛత పై ప్రజ లకు అవగాహన కలిప్పించడానికి ఈ కార్యక్రమం చేపడుతున్నామని ఆయన చెప్పారు.

# ఎమెల్యే పీలాకు స్వాగత ఏర్పాట్లు

## నూకాంబిక ఆలయం వద్ద బహిరంగ సభ



నకాపల్లి :అనకాపల్లి ఎమ్మెల్యే పీలా గోవిందసత్యనారాయణకు స్వాగతం పలికేందుకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఏర్పాట్లు చేసారు. ఆదివారం ఉదయం తిరుమల నుండి, అనకాపల్లికి తిరుమల ఎక్స్‌ప్రెస్‌లో విచ్చేస్తున్న ఎమ్మెల్యేకు స్వాగతం పలికి, భారీ ఎత్తున బైక్‌ర్యాలీ నిర్వహించాలని, తెలుగుయువత నాయకులు మళ్ల రాంబుజ్జి తదితరులు చర్యలు తీసుకున్నారు. తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీకి 31 కోట్ల రూపాయలు నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వం ఇచ్చిన జివోను ఇప్పటికే తిరుపతి వెంకటేశ్వర స్వామి పాదాల చెంతన ఉంచి, అనకాపల్లి వస్తున్న ఎమ్మెల్యేకు స్వాగతం పలికి ర్యాలీ నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. రైల్వే స్టేషన్‌నుంచి రామచంద్రాథియేటర్, నెహ్రూచౌక్, చిననాల్గురోడ్ల జంక్షన్, సుంకర మెట్ట మీదుగా సత్తమ్మ గుడి ముందునుండి, పర మేశ్వరి పార్క్ చేరుకుని, అక్కడ నుండి సంతబయలు మీదుగా నూకాంబిక అమ్మ వారి ఆలయం వరకు ర్యాలీ సాగుతుంది, నూకాంబికాను దర్శించుకుని అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, మళ్ల రాంబుజ్జి ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

# చంద్రన్నభీమా పరిహారం పంపిణీ

భీమునిపట్నం : తగరపువలస డివిజన్ 7వవార్డు లో మృతి చెందిన కోలా వెంకటేష్ తల్లి గురయ్యమ్మకు చంద్రన్నభీమా తక్షణ సహాయం రూ.5వేలు తగరపువలస డివిజన్ టీడీపీ అధ్యక్షులు కొప్పులరమేష్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రన్న భీమా పరిహారంకు ప్రతి ఒక్కరూ చేయించుకోవాలని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షు రవ్వవెంకటరావు, కోసూరి రాంబాబు,చిలకా నర్సింగరావు, తెలుగు యువత అధ్యక్షులు తమ్మిన సూరిబాబు,మాదాబత్తుల త్రినాథ్,నరవ రామారావు, ఇప్పక గురునాధ్,భీమామిత్ర వెంకటలక్ష్మి,వాడ్ర లక్ష్మి, ఆర్.పి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

## 21 నుంచి ఆశ్రమ ఆరోగ్య వాలంటీర్లు సమ్మె

కొయ్యూరు : ఈ నెల 21 నుంచి మన్యంలో 122 ఆశ్రమ పాఠశాలల్లో పని చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలంతా సమ్మె చేపడుతున్నామని కొయ్యూరు ఆరోగ్య కార్యకర్తల సంఘ అధ్యక్షుడు ఎన్.కిరణ్ తెలిపారు. శనివారం వేసవి తర్వాత పాఠశాలలు తిరిగి ప్రారంభించి మూడు నెలలు గడిచినా ఇంత వరకు తమకు నియామక పత్రాలు రాలేదన్నారు. ఐటిడిఎ అధికారులను అడిగితే వారికి సంబంధం లేదని తప్పించు కుంటున్నారన్నారు. తాము ఎవరు ఆదీనంలో ఉన్నామో తెలియడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

# సీపీఎస్ రద్దుకు 'ఛలో అసెంబ్లీ'



అచ్యుతాపురం: సిపిఎస్ రద్దుకై ఈనెల 18వతేదీన ఫ్యాప్టో నేతృత్వంలో 'ఛలో అసెంబ్లీ' కార్యక్రమానికి ఉద్యోగ, ఉపాధ్యాయులు తరలిరావాలని ఫ్యాప్టో జిల్లా కో-ఛైర్మన్ జి.మధు పిలుపునిచ్చారు. మండల కేంద్రంలో శనివారం ఫ్యాప్టో భాగస్వామ్య సంఘాల సమన్వయ సమావేశంలో కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉద్యోగ, ఉపాధ్యాయుల ఆర్థిక, సామాజిక భద్రతను తుంగలో తొక్కి, కార్పొరేట్ రంగానికి లక్షల కోట్ల రూపాయలు పెట్టుబడిని సమకూర్చడానికి 'సిపిఎస్ విధానాన్ని' తెచ్చారని ఆరోపించారు. సిపిఎస్ రద్దుకు దశలవారీ ఆందోళన చేపట్టామన్నారు. జూలై, ఆగస్టు మాసాల్లో 12రోజుల పాటు రాష్ట్రమంతా 'క్విట్ సిపిఎస్' పోరుజాతా, విజయవాడలో భారీ ర్యాలీ- బహిరంగ సభ నిర్వహించామన్నారు. అలాగే సిపిఎస్ అమలు దినం సెప్టెంబర్ 1న వేలాదిమంది ఉద్యోగ, ఉపాధ్యాయులు సామూహిక సెలవు పెట్టి జిల్లా కలెక్టర్ కార్యాలయాలను ముట్టడించామన్నారు. అయినప్పటికీ లక్షా ఎనభై ఆరువేల ఉద్యోగ, ఉపాధ్యాయ కుటుంబాల డిమాండ్‌పై ప్రభుత్వం స్పందించడం లేదన్నారు. ప్రస్తుతం నడుస్తున్న అసెంబ్లీ సమావేశాల్లో 'సిపిఎస్ పథకాన్ని' రద్దు చేస్తూ తీర్మానం చేయాలనే డిమాండ్‌తో 'ఛలో అసెంబ్లీ' నిర్వహిస్తున్నామన్నారు. ఈ నెల 18వతేదీ నాటికి ప్రభుత్వం సానుకూలంగా స్పందించకుంటే 19న 'చాక్ డౌన్' కార్యక్రమానికి పిలుపునిచ్చామన్నారు. అంతేగాక నిరవధిక సమ్మెకు కూడా వెనుకాడబోమని మధు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో సబ్బవరపు నూకరాజు, మారిశెట్టి వెంకటప్పారావు, జి.ఎస్.ప్రకాష్, కొల్లి రాజు, వి.శ్రీలక్ష్మి, కుండల చిరంజీవిరావు తదితరులు పాల్గొన్నారు.

DMK ITI (p)
TRADES: Electrician & Fitter Scholorship for Eligible Candidates
Note: అతి తక్కువ ఫీజులకు సీటు ఇవ్వబడును
Sabbavaram, Visakhapatnam (Dt.) 531035
Contract: 83090 08289

APOSS (ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఓపెన్ స్కూల్)
Direct: SSC & Inter ( Any group ) One Sitting pass Guarantee, DMK Junior College, Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464

SREE KUSUMA HARANATH COLLEGE OF EDUCTION (D.ED.,)
2017-19 Batch సీట్లు అతి తక్కువ ఫీజులకు ( 1 సం. కలిసొచ్చును )
2017-19 Batch సీట్లు కూడా అతి తక్కువ ఫీజులకు ఇవ్వబడును.
Sabbavaram, Visakhapatnam (Dt). 531035
Contact: 9441426955, 7396221464